హుస్సేన్ సాగర్ అగ్ని ప్రమాదంలో...

## రెండు బోట్లు దగ్ధం

భరతమాతకు జల హారతిలో ఘటన



2

కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 27 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 298 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



2

ఢిల్లీలో ఘనంగా

## గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి



ఏడాదిగా

# కనిపించని కేసీఆర్

ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు

కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లు ప్రవర్తిస్తున్న బండి

ఎన్నికల వరకే రాజకీయాలు, తరువాత అభివృద్ధి పనులకే అంకితం

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్):** తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీల నేతలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గూడలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల సిద్ధాంతం ఆధారంగా కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇళ్లు, రేషన్ కార్డు రాలేదని విమర్శించారు. చౌక బారు విమర్శలు చేయొద్దని ప్రతి పక్షాలను హెచ్చరిస్తున్నానని ..మిగతా 2లో



జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజాలో విద్యార్థుల కోలాహలం, జన సందోహం మధ్య, సాంస్కృతిక కార్యక్రమాలతో మొదలైన భారతమాత మహా హారతి వేడుక. ఈ సందర్భంగా పద్మ పురస్కారానికి ఎంపికైన నందమూరి బాలకృష్ణ కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

- హైదరాబాద్ (నిఘా న్యూస్)

ప్రభుత్వ కార్యక్రమాల్లో మా అన్న

# బాజాప్తాగా పాల్గొంటారు

ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఏ హోదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని బీఆర్ఎస్ ధ్వజం
- కలెక్టర్ ఉండగా ప్రొటోకాల్ పక్కనపెట్టి ఆయననే ముఖ్య అతిథిగా ట్రీట్
- నేను బిజీగా ఉండడం వల్ల నా సోదరుడు పాల్గొంటే తప్పేంటి
- కొడంగల్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్న సోదరుడు
- ప్రజలకు సేవ చేయడానికి పదవులు ఉండాల్సిన అవసరం లేదు
- తన గైర్హాజరులో సోదరుడు తిరుపతిరెడ్డి ప్రజలకు సేవ చేస్తున్నాడు



**నారాయణపేట జనవరి 26 (నిఘా న్యూస్):** తెలంగాణలో నేటి నుంచి నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు నారాయణపేట జిల్లా చంద్రవంచ గ్రామం నుంచి ఈ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన రేవంత్ రెడ్డి. తన సోదరుడు తిరుపతి రెడ్డి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనటంపై వస్తున్న విమర్శలపై స్పందించారు. తన అన్న ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటే తప్పేంటీ అని అడగటమే కాదు బాజాప్తా పాల్గొంటాడని సందేశం ఇచ్చారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాజకీయాలు రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. అధికార పక్షంలో ఏ ఒక్క తప్పు దొరికినా ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ చీల్చిచెండాడే ప్రయత్నాలు చేస్తుంది. ఈ క్రమంలోనే, మొన్నటి వరకు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి నియోజకవర్గంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆయనే స్వయంగా పంపిణీ చేయటం, కలెక్టర్ ఉండగా ప్రొటోకాల్ పక్కనపెట్టి ఆయననే ముఖ్య అతిథిగా ట్రీట్ చేస్తూ ..మిగతా 2లో



ప్రజల ఆకాంక్షలు

## నెరవేర్చడానికి కృషి

ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ

ప్రతిష్టాత్మకంగా పథకాల అందజేత

**నారాయణపేట జనవరి 26 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుడానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ..మిగతా 2లో

ప్రతిపక్ష రాష్ట్రాలపై..

## కేంద్రం దండయాత్ర

పద్మ పురస్కారాలపై రేవంత్ నిరసన

ప్రభుత్వం సిఫారసు చేసిన ఏ ఒక్కరికి రాని అవార్డు

ఏపీకి ఐదు ఇచ్చారు, తెలంగాణకు నాలుగైనా ఇవ్వలేదు

2

# ఏపీ రాజ్‌భవన్‌లో ఎట్ హోం

హాజరైన చంద్రబాబు దంపతులు, పవన్ కళ్యాణ్

**విజయవాడ జనవరి 26 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడలోని ఏపీ రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్, డీజీపీ, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు.



# తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్ హోం



హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



అంబేద్కర్‌ను అవమానించినోళ్లకు...

## పురస్కారాలు అందజేసిన కాంగ్రెస్

అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించిన బీజేపీ

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు

**రాజమండ్రి జనవరి 26 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్ ను అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీనే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. ఆమె రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు గతంలో బీజేపీ లపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. అంబేద్కర్ తమ నాయకుడిని చెబుతోన్న కాంగ్రెస్ ఆయనకు భారతరత్న ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు.అటల్ బిహారీ వాజ్‌పేయ్ ప్రభుత్వం వచ్చాక ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను బీజేపీ ఏనాడు అగౌరవపరిచలేదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని కూడా తాము ఎన్నడూ ఉల్లంఘించి ప్రవర్తించలేదని గుర్తు ..మిగతా 2లో

విజయవాడలో

# గణతంత్ర వేడుకలు



జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్

**విజయవాడ జనవరి 26 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ గ్రౌండ్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రజల ..మిగతా 2లో

ఇందిరా గాంధీ అనుచరురాలు

# ఘంషీ భాయి మృతి

**ఘట్ కేసర్ జనవరి 26 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియ మిత్రురాలు అయినటువంటి విస్లావత్ ఘంషీ భాయి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ..మిగతా 2లో





90 వేల మంది సరిహద్దులకు వెళ్తే సరే..

# లేదంటే ఇంటికి

ప్రభుత్వ వ్యయాలు తగ్గించే పనిలో ట్రంప్

**వాషింగ్టన్ జనవరి 26 (నిఘా న్యూస్):** ట్రంప్ పదవి చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే పనిని చురుగ్గా ముందుకు తీసుకెళుతున్నారు. తాజాగా ఆ దేశంలో పన్నులు వసూళ్లు చేసే ఇంటర్నెల్ రెవెన్యూ సర్వీస్‌లో కొత్తగా చేరిన 90 వేల మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విషయాన్ని లాస్ వేగాస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రస్తావించారు. వారిలో 88 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడమో లేదా నియమించుకొనేందుకు ప్రయత్నించడమో చేశాము.ఇప్పుడు వారిని తొలగించడమో లేదా సరిహద్దులకు పంపడమో చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపడమే సరైన పని అనుకొంటానని వ్యాఖ్యానించారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90 రోజులపాటు స్తంభింపజేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ, ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ ఆదేశాలు ఇచ్చే వరకు ఆపేయాల్సిందే. మరోవైపు ట్రంప్ సరికొత్త ఎక్స్‌టర్నల్ రెవెన్యూ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పనులు ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్త ప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా టారీఫ్‌ను ..మిగతా 2లో



## ఇందిరా గాంధీ అనుచరురాలు
# ఘంషీ భాయి మృతి

మొదటి పేజీ తరువాయి...

బాధపడుతూ శనివారం సాయంత్రం ఆమె కన్నుమూశారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీలో పనిచేసి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన, విస్లావత్ ఘంషీ బాయిని ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆమెను ఎంతో ఆప్యాయంగా పలకరించి అక్కున చేర్చుకునేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివరించారు అన్నోజిగూడలోని ఆమె నివాసానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు ఆమె భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పారు. అదేవిధంగా గ్రామంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా పోచారం మాజీ సర్పంచ్ చిన్న నరసింహులు గౌడ్, మాజీ పంచాయతీ సభ్యుడు బోదాస్ వెంకటేష్ ఆమె భౌతిక్యానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నవావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి , బంధుమిత్రు, నాయకులు నవావత్ దేవ్ సింగ్ నాయక్, రామ్ సింగ్ నాయక్, బిజెపి జాతీయ నాయకుడు నవావత్ దిక్కు నాథ్ నాయక్, తార సింగ్ నాయక్, బిజెపి పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు నవావత్ సురేష్ నాయక్, దంసింగ్ నాయక్, ఎస్ బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్-ఖమ్మం హైవేపై
# ఘోర ప్రమాదం
### నలుగురు మృతి

వరంగల్, జనవరి 26 (నిఘా న్యూస్): వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అధిక వేగంతో ఉన్న లారీ అదుపు తప్పి ఆటోలపై పడిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. వివరాల ప్రకారం.. ఖిల్లా వరంగల్ మామునూరు నాలుగో బెటాలియన్ సమీపంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళుతున్న లారీ బోల్తా పడింది. ఈ సందర్భంగా రెండు ఆటోలపై లారీ పడిపో వడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతిచెందిన వారిలో ముగ్గురు మహిళలు, ఓ బాలుడు ఉన్నారు. అయితే, లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని స్థానికులు చెబుతున్నారు.

## హుస్సేన్ సాగర్ అగ్ని ప్రమాదంలో...
# రెండు బోట్లు దగ్ధం
### భరతమాతకు జల హారతిలో ఘటన

హైదరాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్): గణతంత్ర దినోత్సవాల వేళ హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భరతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరతమాతకు మహా హారతి కార్యక్రమంలో భాగంగా బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్‌లోని రెండు బోట్లలో బాణాసంచా పేలి, మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెండు బోట్లకు మంటలు అంటుకున్నాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటలతో రెండు బోట్లు కాలిబూడిదవుతున్నాయి. ఈ ప్రమాదంలో బోట్లలో ఉన్న పలువురికి గాయాలైనట్టు తెలుస్తోంది.

## అంబేద్కర్‌ను అవమానించినోళ్లకు...
# పురస్కారాలు అందజేసిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

చేశారు. విధివిధానాలు రూపొందించాకే పార్లమెంటులో జమిలి ఎన్నికల బిల్లు ను తీసుకొచ్చామని తెలిపారు. అల్లు అర్జున్ అరెస్ట్ విషయంలో సమగ్ర విచారణ జరిగిన తరువాతే చర్యలు తీసుకోవాలని అన్నారు. తొక్కిసలాట జరిగిన ప్రాంతంలో పోలీస్ సెక్యూరిటీ సరిగా లేదని పురందేశ్వరి అన్నారు.

# విజయవాడలో గణతంత్ర వేడుకలు

మొదటి పేజీ తరువాయి...


ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా చేసినట్లు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని చెప్పారు. 10 సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని వివరించారు. ఉండవల్లిలో సీఎం చంద్రబాబు గణతంత్ర వేడుకలను నిర్వహించారు. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో మా అన్న బాజాప్తాగా పాల్గొంటారు

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థులతో స్వాగతాలు పలికించటం, ఇలా రకరకాల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. ఏ హోదాలో తిరుపతి రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడని ప్రశ్నించింది. కాగా ఈ విషయంపై ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి. నేడు (జనవరి 26) స్పందించారు. రాష్ట్రంలో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించిన నేపథ్యంలో ప్రభుత్వం తరపున నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించిన రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటే తప్పేంటని సభా వేదికగా ప్రశ్నించారు. తాను రాష్ట్ర పనుల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో నియోజవర్గానికి సంబంధించిన పనులను తన సోదరుడు తిరుపతి రెడ్డి చూసుకుంటున్నాడని స్పష్టం చేశారు. తాను పాలన బాధ్యతల్లో మునిగిపోతుండటం వల్ల.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తిరుపతి రెడ్డి అందుబాటులో ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఎలాంటి పదవి లేకపోయిన తిరుపతి రెడ్డి ఎందుకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారంటూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ లబోదిబోమంటుందని రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ప్రజా సేవ చేసేందుకు పదవి ఉండాల్సిన అవసరం లేదని ఎలాంటి హోదా లేకుండానే నియోజకవర్గ ప్రజల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ఒక పదవి, కేటీఆర్, కవిత, హరీష్ రావు ఇలా ఒక్కొక్కరు ఒక్కో పదవి తీసుకుని దోచుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కానీ ఇప్పుడు ఎలాంటి పదవి లేకుండానే తన సోదరుడు తిరుపతి రెడ్డి ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తు చేశారు.

కొడంగల్ నియోకవర్గంలోని ప్రజలకు ఏ చిన్న అవసరమొచ్చినా కుటుంబ సభ్యునిలా వెళ్లి వాళ్లకు తిరుపతి రెడ్డి అండగా నిలుస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో బస్ డిపోను స్థలం




కొనిచ్చామని. స్కూళ్లకు కూడా భూములు ఇచ్చామని, ఎంతో మందిని ఆర్థికంగా తమ కుటుంబం ఆదుకుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో తాను బిజీగా ఉంటే నియోజకవర్గ ప్రజలకు తిరుపతి రెడ్డి అందుబాటులో ఉంటారని మరోసారి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రెడ్డిపై తరచూ వస్తున్న విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో. ప్రతిపక్షాలకు పూర్తి క్లారిటీ ఇచ్చినట్టయింది. తిరుపతి రెడ్డికి ఎలాంటి పదవి లేకపోయినా, బాజాప్తా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారని బహిరంగ సభ వేదికగా రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టేశారు. కేవలం చెప్పటమే కాదు, ప్రభుత్వం తరపున నిర్వహించిన అధికారిక కార్యక్రమైన బహిరంగ సభలో మొదటివరసలో సీఎస్ శాంతి కుమారి పక్క సీట్లోనే తిరుపతి రెడ్డిని కూర్చోబెట్టి అందరికీ బలమైన సందేశం ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.

## ప్రతిపక్ష రాష్ట్రాలపై..
# కేంద్రం దండయాత్ర
### పద్మ పురస్కారాలపై రేవంత్ నిరసన
### ప్రభుత్వం సిఫారసు చేసిన ఏ ఒక్కరికి రాని అవార్డు
### ఏపీకి ఐదు ఇచ్చారు, తెలంగాణకు నాలుగైనా ఇవ్వలేదు



హైదరాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్): పద్మ అవార్డుల విషయంలో కేంద్రం తెలంగాణపై వివక్ష చూపిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రం సిఫారసు చేసిన వారికి పురస్కారాలు ఇవ్వలేదని ఆక్షేపించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా, డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. తాము చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, గద్దర్, జయధీర్ తిరుమలరావు పేర్లు సిఫార్సు చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఏపీకి ఐదు అవార్డులు ఇచ్చారని, తెలంగాణకు నాలుగైనా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మ అవార్డుల విషంలో చూపిన వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తానని చెప్పారు. ఇక వీసీల నియామకం యూజీసీ ద్వారా చేపట్టే యత్నం జరుగుతోందని రేవంత్ అన్నారు. యూజీసీ ద్వారా కేంద్రం పెత్తనం చేసే ప్రయత్నం మంచిది సరైంది కాదని అన్నారు. వర్సిటీల స్వయం ప్రతిపత్తి హరించాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. వర్సిటీలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. కేంద్రం కుట్రలను ఎలాగైనా అడ్డుకోవాల్సిందేనని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల సీఎంలతో కలిసి యూజీసీ నిబంధనలపై పోరాడతామన్నారు. యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగంపై దాడి వంటివేనని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోందని, ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా అని ప్రశ్నించారు. కేంద్రం తక్షణమే యూజీసీ నిబంధనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

తెలుగు రాష్ట్రాలకు ఏడు అవార్డులు కాగా, 2025 ఏడాదికి గానూ కేంద్రం మొత్తం 139 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. వీరిలో ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మంది పద్మ భూషణ్, 113 మందిని పద్మ శ్రీ అవార్డులను ప్రకటించారు. 23 మంది మహిళలు, 10 మంది ఎన్నారైలు, ఇతర దేశాలకు చెందిన వారికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఏడుగురికి అవకాశం దక్కింది. తెలంగాణ నుంచి డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డికి (వైద్యం) పద్మ విభూషణ్, మందకృష్ణ మాదిగ (ప్రజా వ్యవహారాలు) పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఏపీ నుంచి టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ (కళలు) –పద్మభూషణ్, కృష్ణ (సాహిత్యం) – పద్మశ్రీ, మాడుగుల నాగఫణి శర్మ (కళలు) పద్మశ్రీ, వద్దిరాజు రాఘవేంద్రాచార్య (సాహిత్యం)– పద్మశ్రీ, మిర్యాల అప్పారావ్ (కళలు)– పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికయ్యారు.



## ఢిల్లీలో ఘనంగా
# గణతంత్ర వేడుకలు
### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ జనవరి 26 (నిఘా న్యూస్): గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శించారు.

#### సైనిక అమరవీరులకు మోదీ నివాళి

76వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని దిల్లీలో ప్రధాని నరేద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళి అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. అమరులకు రెండునిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం ప్రధాని మోదీ కర్తవ్యపథ్‌కు చేరుకున్నారు.

#### మహానుభావులకు శిరస్సు వంచి ప్రణామం

అంతకుముందు దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మోదీ. మన ప్రయాణం ప్రజాస్వామ్య పద్ధతిలో, గౌరవంగా, ఐక్యంగా సాగేలా రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులకు శిరస్సు వంచి ప్రణామం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ ఆశయాల పరిరక్షణకు, బలమైన, సుసంపన్న భారతావనిని నిర్మించే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను ఈ వేడుక బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి

మొదటి పేజీ తరువాయి...

ప్రారంభిస్తూ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే"

#### రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి

"అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ. 2లక్షల వరకూ రుణమాఫీ చేశాం. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 21 వేల కోట్లు వేశాం. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం. ఏడాదికి ఎకరాకు రూ. 12వేలు చొప్పున ఇస్తున్నాం. ఇవాళ ఆదివారం కాబట్టి, రైతు భరోసా డబ్బులు జమకావు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయి. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చాం. ఈ పథకం కింద రూ. 12వేలు ఇస్తున్నాం.

గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదు. గ్రామాల్లో ఎవరికైనా రెండు పడకల గది ఇల్లు వచ్చిందా? పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ. 5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. గతంలో ఏదైనా కావాలంటే,



ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది.

ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రూ. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు సభకు రాని దుస్థితి. దీన్ని ఏమనాలి ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే.. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే, ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదని రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# నటుడు బాలకృష్ణకు పద్మ అవార్డు

హైదరాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుంది భారత ప్రభుత్వం జనవరి 25న పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈసారి కళారంగంలో తెలుగు ఇండస్ట్రీ నుంచి నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది భారత ప్రభుత్వం. కాగా కేంద్ర సర్కార్ తనకు పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రకటించటంపై బాలకృష్ణ తొలిసారి స్పందించారు. బాలకృష్ణను పద్మభూషన్ వరించటం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బాలయ్య నివాసానికి స్వయంగా వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు ఎనలేని సేవలు అందించారని క్యాన్సర్ ఆసుపత్రికి ఛైర్మన్‌గా ఉంటూ.. నిరుపేదలకు సహాయం చేస్తున్నారని కొనియాడారు. మరో వైపు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి పద్మభూషణ్ ప్రకటించడం సంతోషకరమని కిషన్ రెడ్డి అభిప్రాయడ్డారు. మరోవైపు బాలకృష్ణ కూడా మీడియాతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా సినీ పరిశ్రమలో ఉంటూ సమాజానికి స్ఫూర్తిదాయక సినిమాలు తీస్తున్నానని బాలకృష్ణ చెప్పుకొచ్చారు. 15 ఏళ్లుగా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, ప్రజాప్రతినిధిగా చేస్తున్న నిస్వార్థ సేవలను భారత ప్రభుత్వం గుర్తించినందుకు బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు. పద్మభూషణ్ రావడం చాలా సంతోకరంగా ఉందని తెలిపారు. ఈ పురస్కారాన్ని విలువగా కంటే కూడా ఒక బాధ్యతగా భావిస్తానని తెలిపారు. మళ్లీ వెన్నుతట్టి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఉత్సాహ పరిచారన్నారు. ఈ సందర్భంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని బాలకృష్ణ తెలిపారు.

## ఏడాదిగా
# కనిపించని కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు అన్నట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉక్కు మహిళ ఇందిరమ్మ పేరు పెట్టొద్దని అంటున్నాడని ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ పార్టీ అంటే నమ్మకం,మాట ఇస్తే నిలుపుకుంటామని ప్రకటించారు. అన్ని కులాలు, మతాలను అక్కున చేర్చుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. తెలంగాణను కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చిపోయారని మండిపడ్డారు. ఏడాది నుంచి కేసీఆర్ ఎవరికీ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు అని ప్రశ్నించారు. తాము ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తామని, ఆ తర్వాత అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యం అని అన్నారు.

## 90 వేల మంది సరిహద్దులకు వెళ్తే సరే..
# లేదంటే ఇంటికి

మొదటి పేజీ తరువాయి...

విధించనుంది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకోనుంది.

#### బైడెన్ ఆపారు.. ట్రంప్ ఇచ్చారు

ఇజ్రాయెల్‌కు రెండు వేలపౌండ్ల బాంబులు

మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ సాయంత్రం 5 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అదే సమయంలో డీఈఐ శిక్షణను తక్షణమే ముగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

## కేసీఆర్ పేరు తీయకుండా
# ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా
### సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు

హైదరాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్) కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చినవా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. దావోస్ పోతే కూడా కేసీఆర్ యాది కోస్తున్నాడు నీకు అని అన్నారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్ ను తిట్టుడు తప్పా చేసిందేమి లేదంటే అది మీకు పరిపాలన చేతగాని తనానికి పరాకాష్ట అని విమర్శించారు. అప్పుడేమో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ముక్కోటి దేవుళ్లను మోసం చేసిండని.. ఈ రోజేమో గణతంత్ర దినోత్సవం సాక్షిగా అందరికీ ఇస్తానని చెప్పి మళ్ళీ కొందరికే అని అంబేద్కర్ ను కూడా మోసం చేశాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఆదివారం జరిగిన గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గజ్వేల్ చరిత్రలో చరిత్రలో ఈ ఐదేళ్లు స్వర్ణయుగం అనే చెప్పాలని అన్నారు.

# ఉప్పల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**ఉప్పల్, జనవరి 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,ఈగ అంజన్న,బాకారం లక్ష్మణ్,తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, కొంపల్లి బాలరాజు, ఆకిటి అఘాంరెడ్డి,భాస్కర్ రెడ్డి, నాగూర్ నాయక్, భూత్కూర్ రాజు, భూత్కూర్ మధన్ గౌడ్, ఖజా మౌలానా, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురలీకృష్ణ రెడ్డి, చింతకింది శ్రీనివాస్, అన్వార్ పాషా, నాగూర్ బాషా, పీరంబీ, సుశీల, గీత, సుజాత, సుద్దమ్మ, మల్లికార్జున్, తిరుపతి, వీరేష్, ప్రశాంత్ రెడ్డి,పాస్తం శ్రీరాములు,తుర్పటి జంగయ్య,రఘు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు




**నిజాంపేట్, జనవరి 26 (నిఘా న్యూస్):** తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగజ్యోతి జాతీయ పతాకని ఆవిష్కరించి జాతీయ జెండాకు సెల్యూట్ చేయడం జరిగింది. అనంతరం తహసిల్దార్ నాగజ్యోతి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులు నుంచి విముక్తి పొందడంతో పోరాడిన స్వతంత్ర సమరయోధులను, పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం హక్కులు కల్పించే రాజ్యాంగాన్ని రాసిన మేధావులను స్మరించుకోవాలని కోరారు. గణతంత్రం అంటే పాలన రాచరికం నుంచి ప్రజల చేతుల్లోకి పాలన రావడమే గణతంత్రం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ ఎంపిటిసి సాయి రెడ్డి మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి మాజీ ఉపసర్పంచ్ రామచందర్ పటేల్ పండుగు కిష్టయ్య రఘుపతి రెడ్డి సప్తగిరి సెట్ ఆర్ ఐ జాన్సన్ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ రికార్డ్ అసిస్టెంట్ పండరి జూనియర్ అసిస్టెంట్ రమేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 26 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకలను దీనబంధు కాలనీలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ కాలనీ వాసులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ కులమతాలు ప్రాంతాలనే వివక్ష లేకుండా అందరూ ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశ రాజ్యాంగాన్ని రచించిన మహానేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలయ్యే విధంగా ప్రతిపౌరుడు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, ఎల్లం నాయుడు, కోశాధికారి ఆవుల రాజు, మోహన్ రావు, వెంకటేశ్వరశెట్టి, సత్యనారాయణరెడ్డి, శ్రావణ్, వెంకటేష్, శివ, హుస్సేన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో కేంద్ర సంఘం ఆవరణలో జెండా ఆవిష్కరణ

### టీఎన్జీవో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, జగదీశ్వర్, ముజీబ్



**నాంపల్లి, జనవరి 26 (నిఘా న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం నాంపల్లి హైదరాబాద్ లో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జెండా ఆవిష్కరణ జరిపారు. టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఏం.హుస్సేని ముజీబ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, నగరశాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కూరాడి శ్రీనివాస్, నాల్గో తరగతి ఉద్యోగుల అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, దాస్య నాయక్, ఖాదర్, కేంద్ర సంఘ నాయకులు నజీర్ అహ్మద్, గోవర్ధన్ రెడ్డి, ఉమాదేవి,శైలజ, శ్రీనివాస గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల సంఘం ఫరూక్ నగర్ కమిటీ ఎన్నిక

### నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేసిన డివిజన్ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి



**షాద్ నగర్, జనవరి 26 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఫరూక్ నగర్ మండల కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పంది వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన షాద్ నగర్ రెడ్డి సంఘం హాల్ లో మండల సమావేశం నిర్వహించి పాత 26 గ్రామాల ఉద్యమ కారులను గుర్తించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమ కారులను గుర్తించాలని, గ్రామాల వారీగా వారి వివరాలు నమోదు చేయాలని నూతన కమిటీకి సూచించారు. నిజమైన ఉద్యమ కారులను గౌరవించే విధంగా కమిటీ నీ ఏర్పాటు చేసుకోవడం ఆనంద దాయకం అన్నారు. అనంతరం ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా దొడ్డి రవీందర్, గౌరవ అధ్యక్షులుగా బాలు నాయక్, సలహా దారులుగా వహీద్ ఘోరి, ఉపాధ్యక్షులు: మహిపాల్ గౌడ్,ఎల్లీజీ, సంతోష్ గౌడ్, పాముల బాలరాజు, ప్రధాన కార్యదర్శి తుపాకుల రవికుమార్, సహాయ కార్యదర్శి సునీల్ రెడ్డి, ప్రవీణ్, రవికుమార్ గౌడ్, శేఖర్, కార్య నిర్వాహక కార్యదర్శి: అశోక్ రెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్, ఉప కోశాధికారిగా మాచారం మాసయ్య, కమిటీ సభ్యులుగా: మామిడి పల్లి శ్రీను, క్రాంతి, సురేష్ యాదవ్, అంజయ్య యాదవ్, హనుమంతు రెడ్డి, రవి, శివ, కాకాజుల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కళ్లెం నరసింహారెడ్డి, పినపాక ప్రభాకర్, మొహ్మద్ సిరాజ్, జంగారీ నరసింహ, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారం దిశగా కురుమలు అడుగులు వేయాలి

- కురుమ సంఘం భవనంలో గణతంత్ర వేడుకలు
- కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, జనవరి 26 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ ఆధ్వర్యములో జిల్లా కురుమ సంఘం భవనంలో జాతీయ జెండా ఆవిష్కరించి, నాయకుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భముగా కడారి అయిలయ్య కురుమ మాట్లాడుతూ మన జాతీయ నాయకుల త్యాగాలను, పోరాటాలను స్మరించుకుంటూ నేటి తరానికి ఈ పండుగల సందర్భంగా వివరించవలసిన అవసరం ఉందన్నారు. దేశ భక్తిని పెంపొందించుకొని, ఐక్య పోరాటాలతో సమ సమాజ నిర్మాణానికి మన వంతు కృషి చేయవలసిన అవసరమున్నదన్నారు. కురుమల జనాభా ఓటు బ్యాంక్ ను దృష్టిలో ఉంచుకొని అధికారం దిశగా అడుగులు వేయవలసిన అవసరమున్నదన్నారు. మధ్య భారత మహారాణి అహల్యాబాయ్ హోల్కర్ ధన్గర్, శ్రీకృష్ణ దేవరాయలు, సంగోళి రాయన్న, కనకదాసు, తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని మన వారసులైన యువతరానికి అవకాశాలు కల్పించుకుందామన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు యేగుర్ల అశోక్ కురుమ, జిల్లా సహాయ కార్యదర్శులు జూలపెల్లి రఘునందన్ కురుమ, మేకల నర్సయ్య కురుమ, ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, నగర అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, కురుమ విద్యా కమిటి రాష్ట్ర ఉపాధ్యక్షులు పీరల్ల కుమారస్వామి కురుమ, జిల్లా సలహాదారులు జూలపెల్లి రాజు కురుమ, కురుమ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప-శ్యామ్ కుమార్ కురుమ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బల్ల వీరయ్య కురుమ, హుజురాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు గోవిందుల భాస్కర్ కురుమ, చిమ్మల్ల బీరయ్య కురుమ, బీర్ల అజయ్ కురుమ, దయ్యాల హరిత, బీర్ల రేణుక, మ్యాకల దేవిక, బీర్ల కవిత, లక్ష్మి, రోశిణి తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పందలపాక హైస్కూల్లో రిపబ్లిక్ డే వేడుకలు



**బిక్కవోలు, 26 జనవరి (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి త్రివర్ణ పతాక ఆవిష్కర్తగా పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజా రెడ్డి సారథ్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ ప్రత్యేక అతిథిగా శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కే శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థుల స్కూల్ బ్యాండ్ త్రివర్ణ పతాక డ్రిల్ విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ తో వందన సమర్పణ చేశారు. శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కే. శ్రీనివాస్ బిక్కవోలు మండలంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఫస్ట్ సెకండ్ థర్డ్ విద్యార్థులకు 30 గ్రాముల రజత పథకాలను అందజేశారు. ఆరు నుంచి పదవ తరగతి వరకు పాఠశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ ఉత్తమ విద్యార్థులకు క్రీడారంగంలో విజయాలు సాధించిన నేటి విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన ఉత్తమ విద్యార్థులకు పథకాలు సర్టిఫికెట్లు విద్యా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా శ్రీ ఫౌండేషన్ అధినేత శ్రీనివాసును సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాల వైపు మార్గాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో రాణిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆ దిశగా విద్యార్థులు ఆధునిక టెక్నాలజీకి బానిసలు కాకుండా మంచికి మాత్రమే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని అప్పుడే సమాజంలో కీర్తి ప్రతిష్టలు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి అభివృద్ధి కమిటీ సభ్యులు తాడి అరవిందం హరి ప్రసాద్ రెడ్డి గొలుగూరి తాతారెడ్డి జయ కృష్ణారెడ్డి శ్రీనివాసుల రెడ్డి సూరిబాబు అంజనీ కుమార్, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన కౌన్సిలర్ సరిత



**షాద్ నగర్, జనవరి 26 (నిఘా న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన జండా వందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ నడికుడ సరిత యాదవ్ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎందరో బలిదానాలు చేశారని, అలాంటి మహనీయులకు నివాళు లర్పించాలని కోరారు. ఐదు సంవత్సరాల కౌన్సిలర్ పదవి కాలం సంతృప్తినించిందని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని, వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా దాతల ఆర్థిక సహాయం కాలనీవాసుల సహకారంతో,భగత్ సింగ్ కాలనీలో కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయాలను పునర్నిర్మాణం చేయడం, బొడ్రాయిని నిలబెట్టడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. పార్టీలకతీతంగా వార్డును సొంత కుటుంబంలా భావించాన ని, భవిష్యత్తులో వార్డు అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని కౌన్సిలర్ నడికూడ సరిత యాదవ్ అన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న నాయకత్వంలోని షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నడికుడి యాదగిరి యాదవ్, నరసింహులు యాదవ్ పిప్పళ్ళ వెంకటేష్ యాదవ్, మహేందర్, మంచిర్యాల రమేష్, కాలనీవాసులు బిక్షపతి ముదిరాజ్, శేఖర్ అప్ప, పిట్టల పెంటయ్య, లక్ష్మయ్య, రామారావు,యూత్ సభ్యులు నవీన్, సంతోష్, శ్రీశైలం యాదవ్ అఖిల్, కుదూస్ యాదయ్య, శేఖర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం

### పోతుగల్ లో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**ముస్తాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సి వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ మాదిగల ఆత్మగౌరవ ప్రతిష్టను పెంచిన ఉద్యమ నాయకుడు మంద కృష్ణ మాదిగ కు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా వారి చిత్రపటానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఎస్సి కాలనీ నుండి గ్రామ పంచాయతీ వద్దకు వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించారు.అక్కడ నుండి బస్టాండ్ వరకు వెళ్లి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాల సమర్పించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్యశ్రీ,108 సేవలు అంగవైకల్యం ఉన్నవారికి పెన్షన్లు ప్రభుత్వాలు అందించడానికి మందకృష్ణ మాదిగ ఆలోచన విధానమే కారణమని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలియజేశారని గుర్తు చేశారు.అలాగే ఇప్పటి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మందకృష్ణ సేవలను కొనియాడారని మరొక సారి గుర్తు చేశారు. అన్ని కులాల హక్కుల ఆశయ సాధన పోరాడిన మందకృష్ణ ఆలోచన విధానాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షణీయమని పోతుగల్ ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. కేవలం మాదిగలకు మాత్రమే కాకుండా అన్ని కులాల సమస్యల పరిష్కారానికి అండగా కృష్ణ మాదిగ ఉంటారని గుర్తు చేశారు. అందుకే ఎస్సీ వర్గీకరణ కోసం అన్ని కులాల మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పాలాభిషేకం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరిపాల భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణాధికారి డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, జనవరి 26 (నిఘా న్యూస్):*

## నందమూరి బాలకృష్ణకు తోనం అభినందనలు



**అనంతగిరి, జనవరి 26 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ నాయకులు తూనం వెంకటేశ్వరరావు నందమూరి బాలకృష్ణ గత 50 సంవత్సరాలుగా 109 సినిమాలలో నటించి అశేష ప్రేక్షక లోకాన్ని తన నటనతో మెప్పించి, మైమరపించిన మన హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారానికి ఎంపిక చేయటం హర్షం ప్రకటించారు.

## ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీలో జెండా పండుగ



**ఎమ్మిగనూర్, జనవరి 26 (నిఘా న్యూస్):** ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ శ్రీరామ విద్యా నికేతన్ పాఠశాల యందు నేడు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేష్ శుక్లాజి, జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదుగుండు ఈరన్న, జిల్లా సెక్రెటరీ మల్లికార్జున రావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. రెపరెపలాడిన మువ్వెన్నల జెండా ఎగురవేసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ విద్యానికేతన్ కరస్పాండెంట్ చాయ విటోబా హెడ్మాస్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యవంతులుగా ఎదగాలి

### బిఆర్ఎస్ యువనేత వై.రవీందర్ యాదవ్




**షాద్ నగర్, జనవరి 26 (నిఘా న్యూస్):** పట్టణంలోని ఎస్ ఆర్ కె ఫిట్నెస్ క్లబ్ వద్ద 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి యువ నాయకుడు మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ జండా ఆవిష్కరణ చేశారు. ఎస్.ఆర్.కె.ఫిట్నెస్ క్లబ్ అధినేత షారుక్, యువ నాయకుడు మహమ్మద్ ఏజాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జండావిష్కరణ అనంతరం మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతులుగా తయారు కావాలని దేశ రక్షణతో పాటు ప్రాంతరక్షణకు పాటుపడాలని కోరారు.

## పీర్జాదిగూడలో బిఆర్ఎస్ గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**పీర్జాదిగూడ, జనవరి 26 (నిఘా న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగూడ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నగర పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, నరసింహ,శ్రీనివాస్ రెడ్డి,బుల్లెట్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

### పెద్దఅంబర్ పేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్దఅంబర్ పేట్, జనవరి 26 (నిఘా న్యూస్):** 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగల జయశ్రీ, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి కౌన్సిలర్ లు, కో ఆప్షన సభ్యులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

- పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మేకల శివారెడ్డి

**చిలుకా నగర్, జనవరి 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ లోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం కుల బంధువులు 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారత జాతీయ సంగ్రామంలో పద్మశాలి కుల బంధువులు వారు చేసిన త్యాగాన్ని, స్వాతంత్ర్య సంగ్రామానికి మన బంధువులు ఇచ్చిన విరాళాలు గుర్తు చేస్తూ ముమ్మందు భారతజాతి శ్రేయస్సు కోసం మన వంతుగా సత్యాన్ని, ధర్మాన్ని కాపాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చేయూతనందించి భారత స్వాతంత్ర ఫలాలు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ప్రతి పౌరుడికి అందేలా విజ్ఞులము, మేధావులమైన మనం మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. పద్మశాలి కుల బాంధవులు ఆర్థికంగా సామాజికంగా ఉన్నతిని సాధించినప్పటికీ రాజకీయ అధికారాలు చేపట్టడంలో వెనకంజ ఉన్నారని విషయాన్ని తెలియజేస్తూ ముమ్మందు కుల బంధువులు అందరూ ఐక్యమై రాజ్యాధికారం సాధించుటలో మీ వంతు పాత్రను పోషించాలని కోరారు.



జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, చిలుకానగర్ దేవాలయ కమిటీ చైర్మన్ దాసరి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్, పద్మశాలి సంఘం ముఖ్య సలహాదారులు వడ్డేపల్లి కిషోర్, పద్మశాలి కుల ఐక్యతను సాధించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న యువ నాయకులు దేవసాని బాలచందర్, గ్రామ పెద్దలు బూరుగు రమేష్, బోడ విద్యాసాగర్, సిద్ధి రాజు, విఠల్, సంఘ ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్, కోశాధికారి పెండెం నాగార్జున, గూడ శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు డా"బి.బి.రాజు, పెద్ద బొమ్మ రమేష్, ప్రచార కార్యదర్శి సబ్బని సతీష్, చిన్నం నవీన్, సఖినాల దుర్గాప్రసాద్, చందు ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై చిలుకానగర్ లో



ప్రథమంగా పద్మశాలీలు జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం చాలా సంతోషమని మీ ఐక్యత, మీ ముందు చూపు, సమాజానికి, భారత్ జాతికి, అవసరమని మేకల శివారెడ్డి మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయ అధికారం చేజిక్కించుకోవడంలో ముందుండాలని అన్ని కులాలకు అవకాశాలు వస్తున్నాయి, కానీ మీరు వెనుకబడి పోతున్నారని దానిని అందిపుచ్చుకోవాలని మీలో నుండి ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.

## పెబ్బేరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెబ్బేరు, జనవరి 26 (నిఘా న్యూస్):** స్థానిక మున్సిపల్ కేంద్రంతో పాటు పెబ్బేరు మండలంలోని అయా గ్రామాలలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దగ్గర ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడిఓ రవీందర్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీ ,ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్, వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి,ఎంఈవో జయరాములు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాంరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, రంగాపురం పంచాయతీ కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు.కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు వచ్చాయన్నారు. ప్రస్తుత సమాజంలో యువత స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్గంలో పయనించాలని హితవు పలికారు. అనంతరం జాతీయ



జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు మద్యం పంచే పార్టీలు నశించాలి

- పార్లమెంటు అసెంబ్లీలో శ్రమజీవులకు ప్రాతినిధ్యం కల్పించాలి
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**హస్తినాపురం, జనవరి 26 (నిఘా న్యూస్):** శ్రమజీవులకు రాజ్యాంగ హక్కులు, అధికారాలు దక్కాలంటే, పార్లమెంట్, అసెంబ్లీలో మతోన్మాద, అప్రజాస్వామిక శక్తులు ఉండకూడదు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక పారిశుద్ధ్య కార్మికులతో కలిసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు చెన్నోజు శ్రీనివాసులు, నందిగామ వెంకటేష్, యోగేష్ యాదవ్. హస్తినాపురంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగరవేసి భారత రాజ్యాంగ పీఠిక పఠిస్తూ ప్రమాణం చేశారు. భారత రాజ్యాంగం హక్కులు, అధికారాలు దక్కాలంటే శ్రమజీవులు పార్లమెంట్, అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు చంద్రమ్మ, శారద, చింతపట్ల. జంగమ్మ, ఆనంద్, రమేష్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చెప్పులు వేసుకుని జండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత

**యాదగిరిగుట్ట, జనవరి 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గణతంత్ర దినోత్సవం రోజున బీఆర్ఎస్ నేత వివాదంలో చిక్కుకున్నారు. యాదాద్రి యాదగిరిగుట్ట మండలం బాహుపేట లో బీఆర్ఎస్ పార్టీ గద్దె వద్ద ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకల్లో బీ ఆర్ ఎస్ కు చెందిన కౌడే మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెప్పులు వేసుకొని కౌడే మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సంఘటన బాహుపేట గ్రామం లో చర్చనీయాంశమైంది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున,జాతీయ జండా ను చెప్పులు వేసుకొని జెండా ఆవిష్కరణ చేయడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జెండా పండుగరోజు మండల నాయకుడు అని చెప్పుకునే నాయకుడు ఇలా జెండావిష్కరణ చేస్తే సామాన్యులకు, సమాజానికి ఆయన ఏ విధమైన సందేశం ఇస్తున్నాడని పలువురు విమర్శలు చేస్తున్నారు. చేప్పులు వేసుకుని జండా ఆవిష్కరణ చేసిన మహేందర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్



వ్యక్తం చేస్తున్నారు. ఇలా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జండాకు గౌరవం ఇవ్వని నాయకుడిపై అధికారులు పోలీసులు ఎలాంటిచర్యలు తీస్కుంటారో వేచిచుడాలి.

## సంక్షేమ పథకాలను అందజేసిన జెడ్పి సీఈఓ

**తూప్రాన్, జనవరి 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నాలుగు సంక్షేమ పత్రాలను జెడ్పి సీఈఓ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఇమాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసుకొని ప్రథమంగా గణతంత్ర దినోత్సవ సందర్భాన లబ్ధిదారులకు అందజేయడం



జరిగిందని ఇది కేవలం ఈ ఒక్కరోజు మాత్రమే కాదని ఇది గ్రామ పంచాయతీలలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరు భయాందోళనకు గురి కావద్దని కావలసిన వాటిని గ్రామపంచాయతీలో దరఖాస్తు ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, ఎంపీడీవో. కె.శేషాద్రి, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీఓ.సతీష్, డిటిఎస్ శ్రీకాంత్, ప్రభుదాస్, ఏఈపిఆర్ మధు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.ఓ.ఉద్యోగులు, లబ్ది దారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

### మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 26 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి అనాజ్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి దంపతులు హాజరై పదవ తరగతి విద్యార్థులకు సీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని మనల్ని కన్న తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని చదువు నేర్పిన గురువుల వద్ద సంస్కారం నేర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందచేస్తామని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో గణతంత్ర సంబరాలు



**ఉప్పల్, జనవరి 26 (నిఘా న్యూస్):** దేశ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి, ఎందరో సమరయోధుల త్యాగఫలం, నేటి మన గణతంత్ర దినోత్సవ సంబరాలకు కారణమని గుర్తు చేసుకున్నారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న హోం మంత్రి




**విశాఖపట్నం, జనవరి 26 (నిఘా న్యూస్):** విశాఖలోని హోం మంత్రి అనిత క్యాంపు కార్యాలయంలో ఆది వారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోం మంత్రి అనిత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర అమరవీరులకు ఘనంగా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**తూప్రాన్, జనవరి 26 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్ పిల్లలకు బ్యాగులు వాటర్ బాటిలను డొనేట్ చేసిన కుతాడి నరసింహులు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిళ్లను సంఘసేవకుడు నరసింహులు ప్రదానం చేశారు. ఇతను గత కొంతకాలంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేపట్టడం జరుగుతుంది. ఇందుకుగాను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని యువకులు ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవను గుర్తించి కుతాడి నరసింహులును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## అశ్వారావుపేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట, జనవరి 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే జారే క్యాంప్ ఆఫీసులో జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ రాధా రుక్మిణి జాతీయ జెండాను ఆవిష్కరించి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వివిధ కార్యాలయాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పదవ తరగతి బాలికలకు ఆల్-ఇన్-వన్ పుస్తకాలు అందజేత

### శ్రీకాళహస్తి మెడికల్ షాప్ అసోసియేషన్



శ్రీకాళహస్తి జనవరి 26 (నిఘా న్యూస్) గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్నంలోని ధర్మరాజు గుడి ఎదురుగా ఉన్న బీసీ వెల్ఫేర్ మహిళ హాస్టల్ నందు పదవ తరగతి విద్యార్థినులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కెమిస్ట్రీ అసోసియేషన్ కార్యదర్శి రామగుప్త శ్రీకాళహస్తి అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, సెక్రటరీ గోపాల్, కమిటీ సభ్యులు అమరా జనార్ధన్, ముని రెడ్డి, చక్రపాణి, బద్రి మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

## గొల్లల మామిడాడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెదపూడి, జనవరి 26 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ, డి కె ఆర్ జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనపర్తి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు జుత్తిక సూర్య కుమారి గ్రామ సర్పంచ్ లంక మున్ని పేరెంట్స్ కమిటీ చైర్పర్సన్ వల్లి రోషిణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకం ఎగరవేసి త్యాగమూర్తులకు ఘన నివాళులర్పించారు అనంతరం 180 మంది విద్యార్థినిలకు సుమారు మూడు లక్షల విలువగల శంకర నారాయణ పెద్దసైజు డిక్షనరీలు అందజేశారు. గొల్లల మామిడాడ పంచాయతీ వారు విద్యార్థినిలకు చాక్లెట్లు అందజేయగా, రెడ్డి బాబు మోటార్స్ అధినేత ద్వారంపూడి సుబ్బారెడ్డి బాబు మిఠాయిలు పంపిణీ గావించారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి విశ్వనాథ రెడ్డి,కర్రి సుబ్బిరెడ్డి, తాడి వెంకట రామా రెడ్డి పేరెంట్స్ కమిటీ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ, జనవరి 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. హబ్సిగూడ డివిజన్ గిరిజన బస్తి, ఉప్పల్ డివిజన్ చాకలిబస్తీ లో, మెయిన్ రోడ్డు మసీద్, మల్లాపూర్ డివిజన్ హెచ్బీ కాలనీలో, చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ స్వతంత్రంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ ఎప్పటికీ ప్రపంచ దేశాలుకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి ప్రజలందరూ స్వగర్వంగా జరుపుకోవాలని, రాజ్యాంగ నిర్మాతలను దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన మహనీయులను గుర్తు చేసుకోవాలని అన్నారు.

## కౌన్సిలర్ బొంది అరుణకు సన్మానం

**తూప్రాన్, జనవరి 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ కౌన్సిలర్ పదవి కాలం ముగియడంతో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పడాల పల్లిలోని వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ యువత, యువకులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని యువకులు పార్టీలకతీతంగా కులాలకతీతంగా మతాల కతీతంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. గత గడచిన ఐదు సంవత్సరాల కాలంలో పడాలపల్లి 11వ వార్డుకు వారు చేసిన సేవ చిరస్మరణీయమని 11వ వార్డులోని పలువురు నాయకులు, యువకులు, వారు చేసిన సేవలను కొనియాడారు.

## పండ్ల మార్కెట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన చిలుక మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 26 (నిఘా న్యూస్):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బాట సింగారంలోని మార్కెట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, వర్తకులు, కార్మికులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలకు పేరు బోర్డు బహుకరణ




**దమ్మపేట, జనవరి 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పేరు బోర్డును చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి వారి తల్లిదండ్రులు స్వర్గీయ చామర్తి పుండరీకాక్ష శాస్త్రి, వెంకటరమణమ్మ దంపతుల జ్ఞాపకార్థం పేరు బోర్డును బహుకరించారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే పురస్కరించుకొని పాఠశాల పేరు బోర్డును గొట్టిపర్తి నందం జానకమ్మ దంపతులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ప్రారంభించారు. అనంతరం జరిగిన జెండా ఆవిష్కరణ, విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో సాయి ప్రసాద్ శాస్త్రి పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం దమ్మపేట ప్రెస్ క్లబ్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పాకనాటి శ్రీను పాఠశాల సిబ్బంది పిట్టల రాంబాబు అక్కం సత్యనారాయణ తోట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ కార్యాలయంలో జెండా పండగ



**నాగారం, జనవరి 26 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. నాగారం మున్సిపాలిటీ కార్యాలయం, రాంపల్లి వార్డు కార్యాలయంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసారు. అనంతరం నాగారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మాట్లాడుతూ ఈ (5) సంవత్సరాల పదవీ కాలంలో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలర్పించినారని, భారత దేశంలో తయారు చేసిన వస్తువులనే అందరూ కొనుగోలు చేయాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరుతు ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, గూడూరు ఆంజనేయులు, హరిబాబు, ఇతర కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.**

*–శంషాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):*



**వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు.**

*–వికారాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):*

# సమరయోధుల త్యాగ ఫలమే గణతంత్ర దినోత్సవ సంబరం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జనవరి 26 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ మునిసిపల్ కార్యాలయం, మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ గణతంత్ర దినోత్సవం వేడుకలతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో సమరయోధులు త్యాగఫలం నేటి గణతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, చిలుకానగర్ కార్పొరేటర్ గీత, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, సల్ల రాజిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అన్న బాలకృష్ణ, నిరంజనా చారి, వి.బి.నరసింహ, కొండల్ రెడ్డి దేవసాని బాలచందర్, మార్నేని ఫణిందర్, బలవంత చారి, ఏ సూరి యాదగిరి,



పుప్పాల వెంకటేశ్వర్లు పబ్బతి శేఖర్ రెడ్డి, గడ్డం పాపిరెడ్డి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాంపల్లి దయారా ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

**కీసర, జనవరి 26 (నిఘా న్యూస్):** మాదిగ హక్కుల సాధన పోరాటంలో భాగంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గ్రామ గ్రామాన కమిటీలను ప్రతిష్ట పరుస్తున్నామం. కీసర మండలం ఎంఆర్పీఎస్ అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగల ఆధ్వర్యంలో రాంపల్లి దాయర గ్రామ శాఖను ఏర్పాటు చేశారు. నూతన రాంపల్లి దాయర ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఇంచార్జి గంగి ఆంజనేయులు మాదిగ, కీసర మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి అధ్యక్షుడు గంగి ప్రభాకర్ మాదిగను ప్రధాన కార్యదర్శి ముక్క కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా గంగి శ్రీకాంత్ మాదిగ మరియు మరిగల్ల వెంకటేష్ మాదిగ, కార్యదర్శి ఉద్దమర్రి నరసింహ మాదిగ, గంగి గణేష్ మాదిగ అధికార ప్రతినిధి గంగి సుధాకర్ మాదిగ కార్యవర్గ సభ్యులు గంగి శివ మాదిగ మరియు మునిగల ఇస్తారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జి బుడిగే జగన్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు కంచే మిది సంతోష్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శ్యామ్ మాదిగ, కట్ట శంకర్



మాదిగ, ముక్క కృష్ణ, గంగి భిక్షపతి, రాఘవులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహేశ్వరం అర్బన్, జనవరి 26 (నిఘా న్యూస్):** భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో, పహాడీషరీఫ్ లో కౌన్సిలర్ కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ వాణిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. జాతీయగీతం పాడిన అనంతరం కౌన్సిలర్లను, మున్సిపల్ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ హేమలత గౌడ్ మాట్లాడుతూ మొదటగా ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. భారత గణతంత్ర రాజ్య ఆవిర్భవానికి కారణమైన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్ మల్లేష్, మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, కౌన్సిలర్స్ బాకీ విలాస్, జాపాల భావన సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్, బదావత్ రవి నాయక్, బూడిద తేజశ్రీ శ్రీకాంత్ గౌడ్,సప్పిడి లావణ్య రాజు



ముదిరాజ్ మున్సిపల్ ఆఫీసర్స్, వార్డ్ ఆఫీసర్స్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వారసంతను జీపీ ముందు కొనసాగించండి

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్

ముస్తాబాద్ జనవరి 26 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నుండి కొత్త బస్టాండ్ వరకు ప్రతి ఆదివారం వార సంత నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆదివారం నుండి పోతుగల్ రోడ్డుకు సంతను తరలించడం సమంజసం కాదని యధావిధిగా పాత స్థలంలోనే కొనసాగించాలని బిఆర్ఎస్ నాయకులు మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ముందున్న కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిలో వారసంత నిర్వహించడం ప్రజలకు సౌకర్యంగా ఉందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఆదివారం వ్యాపారం జరుగుతుందని పేర్కొన్నారు. చిన్న చిన్న కారణాలతో పోతుగల్ రోడ్డుకు తరలించడం సబబు కాదని రోడ్డు చిన్నదిగా ఉండడంతో ప్రజలకు సంతకు వచ్చేవారికి అసౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. యధావిధిగా మళ్లీ గ్రామపంచాయతీ ముందు రహదారిపై వారసంత కొనసాగేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేందర్రావు, నరసింహారెడ్డి,మాజీ



సర్పంచ్ సుమతి,జానాబాయ్, సావిత్రి,మంజుల,సర్వర్ పాషా,బత్తుల అంజయ్య, మనోహర్,స్వామి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం జెడ్పీహెచ్ఎస్ లో గణతంత్ర వేడుకలు

### విద్యార్థులచే 300 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ సూరారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులచే మువ్వన్నెల జెండాను 300 మీటర్లు అయిన జెండాను వీధి వీధినా వాడవాడలా విద్యార్థులు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో తిరుగుతూ అందర్నీ అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, అమ్మబడి చైర్మన్ అనిత, పర్యావరణవేత్త కోలా రవీందర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సామాజిక కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలు పరిచిన రోజే గణతంత్ర దినోత్సవం గా జరుపు కుంటామని చెప్పారు. అనిత అమ్మబడి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వివరించారు. పాఠశాలలో గత వారం రోజులుగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. కాబడ్డి కోకో లాంగ్ జంప్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరము విద్యార్థులందరికీ కూడా 300 పైగా బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని నాగరాజు గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్, హనుమంతరావు, ఝాన్సీ, సి.పుణ్యవతి, లక్ష్మణ్, రవికుమార్, వెంకట్రావు, కరుణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు క్రాంతి వీర సంగోలి

### తిరుపతి జిల్లా కురుబ సంఘం



**తిరుపతి, జనవరి 26 (నిఘా న్యూస్):** భారతదేశంలో బ్రిటిష్ వారితో పోరాడిన వీరుల్లో క్రాంతి వీర సంగోలి రాయన్న ఒకడని తిరుపతి జిల్లా కురుబ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగిరి రెడ్డప్ప, రమేషులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని తిరుపతి పట్టణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రాంతి వీర సంగోలి రాయన్న కర్ణాటక రాష్ట్రం కురుబ సామాజిక వర్గానికి చెందిన వాడైనప్పటికీ దేశంలో అన్ని వర్గాల ప్రజల మేలుకోరే వ్యక్తిగా బ్రిటిష్ కాలంలోనే పేరుగాంచిన వ్యక్తిని కొనియాడారు. ఈయన 17 98 ఆగస్టు 15న మించారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడినందుకు ఎలాగైనా క్రాంతి వీర సంగోలి రాయన్నను అంతమొందించాలని భావించిన బ్రిటిష్ వారు18 31 జనవరి 26న క్రాంతి వీర సంగోలి రాయన్నను ఉరి తీశారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి త్యాగశీలులైన వారి విగ్రహాలను పట్టణాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణములో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని, భక్త కనకరాజు, క్రాంతి వీర సంగోలి రాయన్న విగ్రహాలను తిరుపతి నడి ఒడ్డున ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కురుబ కులస్తులకు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలన్నారు. అదేవిధంగా తిరుపతి పట్టణంలో గొర్రెలు మేకలు పెంపకం దారుల సొసైటీ చైర్మన్ పదవి కురుబ కులస్తులకు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలాగా గొర్రెల మేకల పెంపకముదారులకు 90 శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ గ్రామం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలకించారు. తదుపరి కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

*–ముస్తాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):*

## పద్మశాలి సంఘం బైక్ ర్యాలీ

### ర్యాలీని ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి




**ఉప్పల్, జనవరి 2 6(నిఘా న్యూస్):** ఉప్పల్, చిల్కనగర్,బీరప్పగడ్డ పద్మశాలి కుల బందువుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 తేదిన జరిగే మార్కండేయ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రతి కుల బందువులకు మన బలాన్ని బలగాన్ని పరిచయం చేస్తూ ఉప్పల్ రామాలయం నుండి చిలుకానగర్ మార్కండేయ దేవాలయం వరకు గడప గడపకు చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ చైతన్య యాత్రను ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాశికంటి నాగరాజు, సామల కృష్ణ,యెన్నం రాజేందర్, సామల నాగరాజు, పెండెం నాగార్జున నేత, విద్యాసాగర్ నేత,సకినాల ప్రసాద్,బెజ్జం శ్రీనివాస్, బాలచందర్,రేణుకా, చంద్రిక,కదువేరు మహేందర్,ఏడేళ్లి నరేష్, గుళ్లపాలి నాగరాజు, సకినాల చందు, లోకానాదం,మల్లేష్, చంద్రం, కాంగ్రెస్ నాయకులు సల్ల ప్రభాకరరెడ్డి పద్మశాలి కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**హైదరాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):** మహిళా దక్షత సమితి విద్యా సంస్థలు, సుమన్ బాలికల జూనియర్ కళాశాల, విడి బజాజ్ మహిళా డిగ్రీ కళాశాల, బన్సీలాల్ మలాని నర్సింగ్ కళాశాలల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డా.శ్రీనివాస్ రావు ఐఆర్ఎస్(రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్), జయ దాగ(డైరెక్టర్, విన్స్‌బయో ప్రొడక్ట్స్ లిమిటెడ్), విజయ్ కుమార్ స్వామి(సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ గూగుల్ మ్యాప్స్), డా.వైఎల్.రవి (ఎంబీబీఎస్, ఎంఎస్(ఈఎన్టీ) హెడ్ అండ్ నెక్ సర్జరీ, వర్టిగో, బ్యాలెన్స్ డిసార్డర్), సజ్జన్ గోయాంకా(మహిళా దక్షత సమితి ట్రస్టీ మెంబర్), మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డా.సరోజ్ బజాజ్, అనురాధ, అనసూయ, కళాశాలల ప్రిన్సిపల్ రమా కుమారి, సుశీల పాటిల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు




**హైదరాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవాన్ని జన్ సేవా సంఘ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినట్లు జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే తెలిపారు. పాఠశాల విద్యార్థులతో కలిసి సంఘ్ అధ్యక్షుడు ఆర్.పి.సింగ్ జెండాను ఎగురవేయగా, ఉపాధ్యక్షుడు గోవింద్ తివారీ, కేంద్ర కమిటీకి చెందిన ఎస్.పి.సింగ్ హాజరయ్యారు. మొహమ్మద్ మునవ్వర్, సంఘ్ సీనియర్ సభ్యులు ఎల్ఎం.చౌదరి, సునీల్ శ్రీవాస్తవ, దినేష్ చందన్, మనోజ్ యాదవ్, నంద్ కిషోర్ చౌదరి, బిఎల్ శ్రీవాస్తవ, నితేష్ కుమార్, రాజేష్ కుమావత్, అనిల్ షెఖావత్, జితేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## జాహ్నవిని అభినందించిన సింగరేణి జిఎం



**ఇల్లందు, జనవరి 26 (నిఘా న్యూస్):** ఇల్లందు 24 ఏరియా లో 76వ గణతంత్ర వేడుకలలో భాగంగా ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో అలరింప చేసిన ఇల్లందు మార్గదర్శిని స్కూల్ ఫోర్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం సామల జాహ్నవిని అభినందిస్తూ ఇల్లందు సింగరేణి జిఎం ఈసం కృష్ణయ్య మొదటి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులైన సామల మాధవి రవితేజ పాల్గొన్నారు.



ఇల్లందు కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను మడుగు సాంబమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎదలపెల్లి అనసూర్య ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కల్తి పద్మ పాయం స్వాతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*–ఇల్లందు, జనవరి 26 (నిఘా న్యూస్):*

## జెండాను ఎగరవేసిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు



**వలిగొండ, జనవరి 26 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీ అధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సమక్షంలో గణతంత్ర దినోత్సవ 76వ రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినారు. మీడియాతో మాట్లాడుతూ అనేక బలిదానాతో స్వాతంత్రం వచ్చిందని, స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలని జిల్లా ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ కమిటీ సభ్యులు కార్యదర్శి జెల్లా నరేందర్ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి,జూకంటి ముత్యాలు, వెలిమినేటి సుధాకర్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి బుర్ర నరసింహ గోగు సుధాకర్ గట్టు నాగరాజు గంజి వెంకటేశం ఐటిపాముల ప్రభాకర్, భీమిడి యాదిరెడ్డి, కే.గోవర్ధన్, బుర్ర నరసింహ గోగు సుధాకర్ మండల నాయకులు మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకలొచ్చా కిష్టయ్య, మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీలు కొమురయ్య, రాజు, నాయకులు గుండు దానయ్య,, సహదేవు,, బొల్ల శ్రీను, కొండూరు సాయి, అరుణ్, శ్రీను, సత్తిరెడ్డి, జెల్ల నరేందర్, కాసుల వెంకన్న పాల్గొన్నారు.




ప్రజలకు ఉత్తమ సేవలందించి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన అంబర్ పేట తహసిల్దార్ వీరబాయికి ప్రశంసా పత్రాన్ని అందజేసిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

*–అంబర్ పేట, జనవరి 26 (నిఘా న్యూస్):*

## జెండాను ఎగరవేసిన స్వచ్ఛ ఆటో డ్రైవర్



**అంబర్ పేట, జనవరి 26 (నిఘా న్యూస్):** అంబర్ పేట కుర్మబస్తీ గాంధీ నైట్ పాఠశాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబర్ పేట నియోజకవర్గం బిజెపి జాయింట్ కన్వీనర్ అచ్చినీ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో డ్రైవర్ రాజేష్ ముఖ్య అతిథిగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రావుల సాయి రోహిత్, కొండూరి సురేష్, కలిశెట్టి సాయిరాం, కొండూరి భరత్, కొండూరు సత్యనారాయణ, అచ్చిని మల్లేష్, శీను మామ, దడిగి అఖిల్, తేజ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక విజిటబుల్ మార్కెట్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్, రజినీ, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట, జనవరి 26 (నిఘా న్యూస్):*

## అంగన్వాడి పిల్లలకు బహుమతుల పంపిణీ



**ధర్మపురి, జనవరి 26 (నిఘా న్యూస్):** ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలం నాయకంపల్లి తండా అంగన్ వాడి పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులకు పత్తిపాక యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ ఎదుల్ల దేవేంద్ర,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలసిన పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం



**పలమనేరు, జనవరి 26 (నిఘా న్యూస్):** పలమనేరు ఆటోనగర్ అండ్ ఎంఎస్ఎంఈ కొత్త కార్యవర్గ సభ్యులు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను సన్మానించి కొత్త కార్యవర్గం పరిచయం చేసుకున్నారు. అనంతరం నూతన పారిశ్రామిక వాడలో నెలకొన్న సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా డ్రైనేజీ, చెత్త తరలింపుతో పాటు ప్రభుత్వం నుంచి అనుమతులు త్వరగా అందేలా చూడాలని విన్నవించారు. దీనిపై స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆటో నగర్ అండ్ ఎంఎస్ఎంఈ అధ్యక్షులు జగదీష్, గౌరవాధ్యక్షులు అమరనాథ రెడ్డి, ఉపాధ్యక్షులు మౌల, మహబూబ్, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, జాయింట్ సెక్రటరీ లు సుబ్రహ్మణ్యం, సలహాదారు దిలీప్ కుమార్, సాంకేతిక సలహా దారు సంతోష్ కుమార్, న్యాయ సలహా దారు గిరిబాబుతో పాటు కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు.. జనసేన బీమా చెక్కు అందించిన మంత్రి



శ్రీకాళహస్తి, జనవరి 26 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఇద్దరు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. మరణించిన క్రియాశీల కార్యకర్తల ఒక్కొక్క కుటుంబాలకి 5 లక్షల రూపాయల బీమా చెక్కులను నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోట సమక్షంలో మంగళగిరిలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులకు అందించారు. చెక్కులు అందుకున్న వారిలో ఇటీవల మరణించిన శ్రీకాళహస్తి మండలం ముచ్చివొలు కి చెందిన ముద్దూరు వెంకటరామయ్య సతీమణి సుధారాణి, రేణిగుంట పట్టణం కి చెందిన అరవ రాఘవేంద్ర సతీమణి అరవ భాను ఉన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం చేయించిన క్రియాశ్రీలక వాలంటీర్ సభ్యులు కావలి శివకుమార్, రాఘవయ్య పాల్గొన్నారు.

# మీర్పేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బాలాపూర్, జనవరి 26 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని 24 వ డివిజన్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కార్పొరేటర్ మాధవి సాయినాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణ గణతంత్ర దినోత్సవం వేడుకలకు మాత్రమే కాదని.. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. అంబేద్కర్ సంఘానికి కుర్చీలు, అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజును మనమందరం గర్వించాల్సిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి చారి, రాజలింగం, ప్రభాకర్, దయాకర్, దాసరి నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, నరేష్, దినేష్, మనోజ్, సుధాకర్, మల్లికార్జున్, వెంకయ్య, అనిల్, జీవన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అబుదాబిలోని.. హిందూ దేవాలయాలను సందర్శించిన మాజీ సర్పంచ్



**మనోహరాబాద్, జనవరి 26 నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ వీరి సహచర బృందం బొచ సన్యాసి, అక్షర పురుషోత్తం, స్వామి నారాయణ సంత, అయిన తన మిత్ర బృందంతో కలిసి బిఏపీఎస్ అబుదాభి దుబాయ్ లోని హిందూ మందిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ హిందూ సాంప్రదాయాన్ని ప్రపంచంలోని నలుమూలల దేశాలు పాటించడం గొప్ప విషయం అని దుబాయ్ లో నిర్మించిన మహా దేవాలయాలు, కట్టడాలు ఎంతో అద్భుతమని పాల రాతితో దేవాలయాలను నిర్మించడం గొప్ప విశేషమని భారతదేశ హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలు ఆచరించడం పట్ల వారు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు భాషాభోయిన చంద్ర శేఖర్ ముదిరాజ్, కాసం రంజిత్ రెడ్డి, గందం లక్ష్మణ్, సతీష్ ఆకుతోట, తూరుపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంగన్నగూడెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### గణతంత్ర రాజ్యం సాధించిన గొప్ప విజయం పంచాయ తీరాజ్ వ్యవస్థ

**బాపులపాడు, జనవరి 26 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, గ్రామ పి.ఎ.సి.ఎస్.లో మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్.ఎం.సి. చైర్మన్ నత్తా అబ్రహాం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఎం.పి.సి. ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ 76 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో భారత గణతంత్ర రాజ్యం సాధించిన అతి గొప్ప విజయం పంచాయితీ రాజ్ వ్యవస్థ అని, ఢిల్లీ పాలనను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్య లక్ష్యంతో మొదలైన ఆ వ్యవస్థ చాలా వరకు ఉద్దేశిత లక్ష్యాలను చేరుకుందన్నారు. రంగన్నగూడెం ఎంపియుపి స్కూల్లో ప్రస్తుతం అత్యంత క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు 95 మంది ఉండటం సరికాదని దీనిని 110కి పెంచాలని, ఈ స్కూలు అభివృద్ధికి పూర్వ విద్యార్థిగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఎంపియుపి స్కూలు ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ స్వర్ణలత మాట్లాడుతూ స్కూలులో మినరల్ వాటర్ ప్లాంటుకు మరమ్మత్తు చేయించాలని, ఆఫీసుకు 10 కుర్చీలు కావాలని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురాగా గ్రామంలోని ఆర్.ఆర్.డి.ఎస్.సహకారంతో ఇవి త్వరలోనే సమకూరుస్తామని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ కోఆప్షన్ సభ్యులుగా వున్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు కసుకుర్తి కృష్ణకిషోర్, దాత కసుకుర్తి రాధాకృష్ణమూర్తి, గ్రామ ప్రముఖులు కనకవల్లి శేషగిరిరావు, సముద్రాల రామయ్య, అలుగుల



ఆనందబాబు, కోడూరుపాడు మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు, పి.ఎ.సి.ఎస్.సభ్యులు కొండపల్లి వెంకటేశ్వరరావు, గండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ స్థాయిలో రంగన్నగూడెం 183వ పోలింగ్బత్కు చెందిన బి.ఎల్.ఓ. ఉత్తమ పని తీరుకు ఎన్నికైన షేక్ నజీమున్నీసాను గ్రామ ప్రజా ప్రతినిధులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. రంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మొత్తం 95 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి వెన్నుదన్నుగా గ్రామానికి చెందిన డ్వాక్రా బుక్ కీపర్ పుట్టు కృష్ణకుమారి స్టీలు పళ్ళాలు ఉచితంగా అందజేశారు.



అంబర్ పేట డివిజన్ లోని బస్తీలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బస్తీ వాసులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట జనవరి 26(నిఘా న్యూస్):*

## వెంకటేశ్వర ఆలయంలో గ్రానైట్ ఫ్లోరింగ్ పనులు



**బాలాపూర్, జనవరి 26 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడలో చారిత్రాత్మకమైన శ్రీ మత్స్యవతార వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గ్రానైట్ ఫ్లోరింగ్ పనులకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి శంకుస్థాపన చేశారు. దాతల సహాయంతో చేపట్టిన గ్రానైట్ ఫ్లోరింగ్ వ్యయం 16.5లక్షలు అవుతుందని, కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి 4 లక్షల విరాళం ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ లు సిద్ధాల లావణ్య బీరప్ప, మేకల విజయలక్ష్మి రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, చారి, రమణ, అవినాష్, సర్వి లత గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు



**అంబర్ పేట, జనవరి 26 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ జస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ప్రజలకు ఉత్తమ సేవలందించి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన అంబర్ పేట మండలం సీనియర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బిక్షపతికి ప్రశంసా పత్రాన్ని అందజేసిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

*–అంబర్ పేట, జనవరి 26 (నిఘా న్యూస్):*

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కాచిగూడ ఇన్స్పెక్టర్



**అంబర్ పేట, జనవరి 26 (నిఘాన్యూస్):** గోల్నాక వెజిటేబుల్ మార్కెట్ హనుమాన్ నగర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాచిగూడ ఇన్స్పెక్టర్ కె.చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎస్సైలు సుభాష్ నరేష్, సురేష్, రవికుమార్, బస్తి అధ్యక్షుడు నరసింహులు ముదిరాజ్, కోశాధికారి లక్ష్మణ్, అనిల్ కుమార్, సతీష్ ముదిరాజ్, శేఖర్, కృష్ణ,రంజిత్, చంద్రకళ, శారదమ్మ, శోభ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా, ఆర్.ఎం.ఓ.డాక్టర్ క్రాంతి కిరణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందించి, బహుమతులను ప్రదానం చేశారు.

*-నాంపల్లి, జనవరి 26 (నిఘా న్యూస్):*

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**శేరిలింగంపల్లి, జనవరి 26 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి,నార్నె శ్రీనివాస రావుతో కలిసి క్యాంపు కార్యాలయం అవరణలో అవిష్కరణకు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ఎగరవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని అలపించి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్ల మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దేశానికి స్వాతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని అన్నారు. సర్వసత్తాక సామ్యవాద లౌకిక



గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 75 ఏళ్ళుపూర్తి చేసుకొని 76 వ వసంతంలోకి అడుగు పెడుతున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంలో, న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, జాతీయ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన గణతంత్ర దినోత్సవ వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం వాడ వాడ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదలు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది రాజ్యాంగం మనకు కలిపించిన హక్కు అని గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం రచించిన పెద్దలను గుర్తు చేసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజక వర్గ సమగ్ర, సంతులిత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీల వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో గణతంత్ర వేడుకలు

### గౌడ సహారిక కురుమను సన్మానించిన జక్కం దామోదర్

**వరంగల్, జనవరి 26 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి 42వ డివిజన్ రంగసాయిపేటలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా స్థానిక లాయర్ కత్తి సాంబయ్య హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కం దామోదర్ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు మిమిక్రీ నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్ కొండోజు నాగరాజా చారి బూర సంతోష్ మునుగుంట్ల మల్లేశం సుతారి సురేష్ సుంకరి సుధాకర్ సుంకర సుజాత దేవి హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల పాఠశాల నుండి పదవ తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన శంభునిపేట ప్రాంతానికి చెందిన విద్యార్థిని గౌడ సహారిక కురుమను కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాని జక్కం దామోదర్ ఘనంగా సన్మానించడం జరిగినది. రంగసాయిపేట నెహ్రూ విగ్రహం దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోలు గొడ్డు సారయ్య జాతీయ జెండా ఎగురవేశారు.



యాదవ నగర్ లో భగత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను కాంగ్రెస్ నాయకుడు దామర కొండ కరుణాకర్ జెండా ఎగురవేశారు. కురుమవాడలోని జాతీయ జెండాను గొట్టె కుమార్ ఎగురవేశారు. కార్యక్రమంలో మండల సీతారాములు ఆవు నూరి వంశీ కంచ సాంబయ్య కంచ బబ్లు పాల్గొన్నారు కురుమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సంఘ ఉపాధ్యక్షుడు మండల ప్రభాకర్ ఎగురవేశారు. కార్యక్రమంలో నంద రమేష్ మండల చిరంజీవి రామకృష్ణ కొంగోండి భాస్కర్ రాజేశ్వర్ కంచ మల్లయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు అభ్యాస పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి చిన్నారులు వేసిన డాన్సులు ఆకట్టుకున్నాయి.

# ధర్మారంలో రెప రెపలాడిన జాతీయ జెండాలు



**ధర్మపురి, జనవరి 26 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా గ్రామ గ్రామనా జాతీయ జెండాలు రెప రెపలాడాయి. మేడారం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఎన్ వెంకట్, సచిన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి జడ్జి బహుమతులు ప్రధానం చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆరిఫుద్దీన్,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శీలం లక్ష్మణ్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి వీరబుచ్చయ్య, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ రూప్ల నాయక్, మేడారం,పత్తిపాక సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, ఎన్.వెంకటరెడ్డి వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి,ఆకారి రాజేశం, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**జగ్గంపేట, జనవరి 26 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి జండా వందనం చేశారు. ముందుగాజాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ 1950లో భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజును పురస్కరించుకుని భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నామని,భారతదేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మారిన సందర్భాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. ఇది దేశమంతటా న్యాయం,





స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మార్గదర్శక సూత్రాల స్థాపనకు సంకేతంగా మారింది అని అన్నారు. దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు ఇచ్చిన అమరవీరులందరికి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త బైరవకృష్ణ, మానేపల్లి బంగార్రాజు, కొత్త రాము, మానేపల్లి వీర్రాజు, బోండా అయ్యప్ప, కంచర్ల బాబు, వి.నాగసత్య, వి.రాంపండు, మాతం శెట్టి సాయిబాబా, వి.శ్రీరామ్మూర్తి, ఎస్.వెంకన్న బాబు, పా బోలు స్వామి, కొత్త నాగ వీర్రాజు, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి బిటెక్ యూత్, ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందాలి



**ధర్మపురి, జనవరి 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తున్న పథకాలను పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో అర్హులైన పేద ప్రజలకు అందేవిధంగా చూడాలని నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలిదర్ కు ఆదివారం వినతి పత్రం గ్రామస్తులు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలకు మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందజేయాలని కార్యదర్శిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దె తిరుపతి, గుండేటి సత్తయ్య,కుంటాల నర్సయ్య,మాణిక్యాల అంజయ్య, తటిపాముల గంగవ్వ, మరుపాక అంజి,రవి,తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో అర్హులకు పత్రాలు అందజేత

**మధిర, జనవరి 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలకు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,మధిర మండలంలోని పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా చిలుకూరును అధికారులు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా ఆదివారం చిలుకూరు గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నాలుగు పథకాల అమలులో భాగంగా చిలుకూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న నాలుగు పథకాల అమలును అర్హులను ఆ గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్యా వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా మధిర మండల ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహశిల్దార్ రాళ్ల బండి రాంబాబు,ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏవో ఏపీవో జానకి రామయ్య పథకాల అమలు తీరును గ్రామ సభలో ప్రజలకు వివరించారు. ఒక్కొక్క పథకానికి అర్హులైన వారి జాబితాను గ్రామసభలో విడుదల చేశారు. రైతు భరోసాకు 807 మంది రైతులు ఎంపిక



కాగా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 47మంది అర్హులు కాగా,తెల్ల రేషన్ కార్డుకు 69 మంది అర్హులు కాగా,ఇందిరమ్మ గృహాలు ప్రకటించాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చావా వేణు,యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్,పాటిబండ్ల సత్యంబాబు,బొమ్మ కంటి హరిబాబు,కర్నాటి రామారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోనాయపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తూప్రాన్, జనవరి 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల పరిధిలోని కోనాయపల్లి(పీ.బి) గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘణంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయులు ప్రకాశ్ ఆవిష్కరించారు. గౌరవ వందనం సమర్పించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత చేగుంటకు చెందిన సిరిసిల్ల భాగ్య శివాజీ, శ్రవణ్ లు పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ లు, స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. క్రమంలో వారు మాట్లాడుతూ కోనాయపల్లి(పీబి) పాఠశాల విద్యార్థులకు ప్రధానం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తాజా మాజీ సర్పంచ్ పాండు, గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నాలుగు పథకాల ప్రొసీడింగ్స్ అందజేత

### ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, జనవరి 26 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం బంజెరుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. నాలుగు పథకాలను మండల స్థాయి అధికారులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో అర్హులైన 48 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,143 మందికి ఇందిరమ్మ ఇళ్లు,320 మందికి రైతు భరోసా,11 మందికి రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మారం మండలం బంజెరుపల్లి గ్రామంలో ఈ నాలుగు పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందనీ,గ్రామస్తుల్లో ఎవరికైనా అర్హత ఉండి లిస్టులో పేర్లు రాకపోతే ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా పథకాలను వర్తింపజేస్తామనీ,ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని





నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, తాసిల్దార్ ఆరిఫుద్దీన్,మండల ప్రత్యేక అధికారి వీరబుచ్చయ్య, ఎంపీడీవో ఐ.ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,నాయకులు కొత్త నరసింహులు, కడారి అంజయ్య, ఏఎంసి డైరెక్టర్లు,అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన జోనల్ కమీషనర్

**శేరిలింగంపల్లి, జనవరి 26 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి జీ.హెచ్.ఎం.సి. జోనల్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డి లతో కలిసి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇదేరోజు మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఉదాత్తమైన సూత్రాలను ప్రతిష్ఠించిన మన రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.మోహన్ గౌడ్, వీరేశం గౌడ్, గఫూర్, కాటా నరసింహ గౌడ్, గోపాల్ యాదవ్,బిజెపి




రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రవి యాదవ్, బీసీ సంఘం నాయకులు భేరి రామచందర్ యాదవ్, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ

### మంత్రి పొంగులేటి

### క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు



**పాలేరు, జనవరి 26 (నిఘా న్యూస్):** పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని, ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయ పాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# పద్మ పూరస్కార గ్రహీతలకు నామ శుభాకాంక్షలు

**ఖమ్మం, జనవరి 26 (నిఘా న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందించి దేశంలో పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన సినీ నటుడు,



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మంది పేద వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి పద్మభూషణ్, వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఏఐజి హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డా.నాగేశ్వర్ రెడ్డి కు పద్మ విభూషణ్ తో పాటుగా దళితాభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత, ప్రజా సేవలో నిత్యం ఉండే నాయకుడు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు, మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం అలానే తెలుగు రాష్ట్రాల్లో పలువురుకి పద్మ అవార్డ్స్ గ్రహీతలకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీహెచ్ఈఎల్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

### అధ్యక్షుడు సురేందర్ చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి, జనవరి 26(నిఘా న్యూస్):** బీహెచ్ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయం అవరణలో అవిష్కరణకు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు సురేందర్ ఎగరవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని అలపించి జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బీహెచ్ఈఎల్ ఎన్.సీ.సీ విద్యార్థులు, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు రెహమాన్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు హరి సింగ్, పిహెచ్సి అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశం, వివిధ సంఘాల నాయకులు, అసోసియేషన్ల నేతలు, ఎస్సీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దేవా అర్జున్, విద్యార్థులు మరియు బీహెచ్ఈఎల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగ ధనుల ఆశయ సాధనకు కృషి

**జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే**



**పలమనేరు, జనవరి 26 (నిఘా న్యూస్):** పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి జెండాను ఎగరవేశారు. జెండా వందనం అనంతరం ఆయన స్వాతంత్ర పోరాటం కోసం అసువులు బాసిన మహనీయుల సేవలను గుర్తు చేశారు.ఆ మహనీయుల ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు,నాగరాజు, క్రిష్ణ మూర్తి, మదన్, శ్రీధర్, కిరణ్, బీ.ఆర్.సి.కుమార్, భాస్కర్,శీను, సుబ్బు,సుధాకర్ లతో పాటు గంగవరం మండలం నాయకులు సోమశేఖర్ గౌడ్,అమరనాథ రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అనంత రామయ్య జన్మదిన వేడుకలు



**బెల్లంకొండ, జనవరి 26(నిఘా న్యూస్):** పెదకూరపాడు నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు దేశెట్టి అనంతరామయ్య పుట్టినరోజు వేడుకలను క్రోసూరు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తుమ్మ వెంగళరెడ్డి ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ గుడిపల్లి పుల్లారావు హాజరయ్యారు.ఈ వేడుకల్లో నారు శ్రీనివాస్ రెడ్డి బెల్లంకొండ భాజపా మండల అధ్యక్షులు ఓర్చు రాజు అమరావతి మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు అచ్చంపేట మండల అధ్యక్షులు తమ్మా రమణారెడ్డి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరరాజా విద్యాలయంలో గణతంత్ర వేడుకలు



**తిరుపతి, జనవరి 26 (నిఘా న్యూస్):** అమరరాజా విద్యాలయం కరకంబాడిలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథి అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలు మాత్రమే కాదు.. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మన సంస్కృతిని, దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**ఘట్‌కేసర్, జనవరి 26,(నిఘా న్యూస్):** ఎన్ ఎఫ్ సీ నగర్ లోని సీనియర్ సిటిజన్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మలోని రమాదేవి మహిపాల్ గౌడ్ తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ లోని సీ–2 పార్కులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి ల పదవి విరమణ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. రమాదేవి మాట్లాడుతు వార్డు సభ్యురాలిగా, కౌన్సిలర్ గా ప్రజల సమస్యల పరిష్కారామే లక్ష్యంగా ప్రభుత్వంపై పోరాడి అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. పదవి కాలం ముగిసిన తర్వాత కూడ తాను ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తన వార్డు పరిధిలో అండర్ గ్రౌండ్ సమస్య, తాగునీరు, విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. సీ–2 పార్కులో సీనియర్ సిటిజన్లు నిర్మించ తలపెట్టిన కార్యాలయ భవనానికి ఆర్థిక సహాయం అందించటంతో పాటు నిరంతరం అండగా ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, రమాదేవి మహిపాల్ గౌడ్, సంగీత ప్రభాకర్ రెడ్డిలు హామీ యిచ్చారు. ఎన్ ఎఫ్ సీ నగర్ సన్ రైజ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సోమయ్య, కార్యదర్శి సుందర్ రావు, ఎన్ ఎఫ్ సీ నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు రూప్ చంద్, కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ నారాయణ, సన్ రైజ్ ఛారిటబల్ ట్రస్టు కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ జంపాల రమేశ్, మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు లింగస్వామి, యాదగిరి, విమల, ప్రేమలత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారిడితో కాలయాపన చేస్తుంది

- ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేస్తాం
- ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్




**సంగారెడ్డి, జనవరి 26 (నిఘా న్యూస్):** రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాటల గారిడితో పాలన కొంసాగిస్తుందని, సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం పరిధిలోని ఎల్లారం గ్రామంలో ప్రజాపాలన కార్యాక్రమ%శీ%లో పాల్గొని మాట్లాడారు రైతులకు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం ఆలసత్వం తగదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు పరిచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెంది%శీ%దని పేర్కొన్నారు. నేడు నాలుగు సంక్షేమ పథకాల అమలు ఆలస్యం చేయకుండా అమలు చేయాలన్నారు.రైతు రుణమాఫి అమలులో బ్యాంకు అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచి%శీ%చారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12వేలు అంది%శీ% చాలన్నారు. గుంట భూమి ఉన్న వారికి రూ.250 రైతు భరోసా కింద వస్తే, భూమి లేని వారికి రూ.12వేలు వస్తున్నాయని తెలిపారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీలో జాబ్ కార్డ్ ఉన్నవారందరికీ వర్తించే విధంగా పునరాలోచించాలన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం విడి వెంటనే సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో తహసీలధ సి డి సి చెర్మెన్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ. వైస్ చెర్మెన్ కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో బడంగ్ పేట్ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు డీ రమాదేవి, స్థానిక ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.**

**- బాలాపూర్, జనవరి 26(నిఘా న్యూస్):**

# రాజ్యాంగమే మన జాతీయ గ్రంథం : జడ్పీటీసీ అన్నవరపు



**గన్నవరం, జనవరి 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగమే మన జాతీయ గ్రంథం, మనది లౌకిక రాజ్యం మతం వ్యక్తిగత అంశం అని మన రాజ్యాంగం చెప్తుంది. అందుకే రాజ్యాంగమే మన జాతీయ గ్రంథం అవుతుంది అని కేసరపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో కేసరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి మౌనిక, మాజీ ఎమ్మెల్యే ముల్పూరి బాలకృష్ణ, ఏ.యం.సి మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావుతో కలిసి జెండా వందనంలో గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజాబెత్ రాణి పాల్గొని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జస్తీ వీరబాబు, వార్డ్ మెంబర్ రత్తయ్య, కేసరపల్లి జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు తోట నరేష్, పిఇటీ శ్రీదేవి, టీచర్లు కేసరపల్లి మండల పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని జంధ్యాల కిరణ్మయి, కాట్రగడ్డ శ్రీజన, గంజి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**తిరుపతి, జనవరి26 (నిఘా న్యూస్):** స్థానిక గాంధీభవన్ ట్రస్ట్ ఆవరణంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీభవన్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రెడ్డి వారి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలనాటి స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర ఫలాలను మనం నేడు అనుభవిస్తున్నా మన్నారు. స్వాతంత్ర సమరయోధులు రెడ్డి వారి నాదముని రెడ్డి సహకారంతో గాంధీభవన్ ఏర్పడిన విషయాన్ని వివరించారు.నేటి రాజకీయ నాయకులు నాటి త్యాగమూర్తుల స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్,బిజెపి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కొత్తపల్లి అజయ్ కుమార్, తిరుపతి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ప్రసన్న కుమార్ రెడ్డి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎం వి ఎస్ మణి, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, బిజెపి నాయకులు డాక్టర్ శ్రీహరి, నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ డాక్టర్ రాజారెడ్డి, తిరుపతి ఇంజనీర్స్ అసోసియేషన్ చైర్మన్ భక్తవత్సలం, సుప్రీంకోర్టు అడ్వకేట్ నాగపట్ల రాజగోపాల్, ప్రజా గాయకుడు సోము ఉమాపతి, దాము, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు



**చింతూరు, జనవరి 26(నిఘా న్యూస్):** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1949నవంబరు 26న రాజ్యాంగ పరిషత్ చే ఆమోదించబడిన భారత రాజ్యాంగం 1950జనవరి 26నుండి అమలులోనికి రావడంతో ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి యస్.అప్పనమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ సేవలు సక్రమంగా అమలు చేస్తారన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల నిర్వహణ సక్రమంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సి.హెచ్.నాగేశ్వరావు, డాక్టర్.వై.పద్మ, కె.శకుంతల, కె.శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, జి.హారతి, కె.శైలజ,జి.సాయి కుమార్, యస్.రమేష్, రామ్మోహన్ రావు, రాజబాబు, యస్.వి.వి.యస్.యస్. మూర్తి,సంగమం నాయుడు, శీనయ్య, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బలిజలు రాజకీయంగా ఎదగాలి

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి, జనవరి 26 (నిఘా న్యూస్):** పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం 14వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. పలమనేరులోని ఓ ప్రైవేట్ కళ్యాణ మంటపం లో జరిగిన కార్యక్రమంలో బాస్ నూతన అధ్యక్షులు విఎం రూపేష్, మాజీ అధ్యక్షులు పిజె సీ బాబు లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సన్మానించారు. 14ఏళ్లుగా బాస్ పలమనేరు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందిస్తూ వస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో బాస్ శాఖలు ఏర్పాటు చేసి బలిజ సామాజికవర్గంలో ఐక్యతకు కృషి చేయాలని ఆయన కోరారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ గౌరవ అధ్యక్షురాలు సుధాకర్, బాస్ నాయకులు పూకా విజయ్ కుమార్, తుడ ఛైర్ పర్సన్ కటారి హేమలత, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన,బాస్ నాయకులు జిల్లేడు అరుణ్ కుమార్, కిరణ్ కుమార్, దైవ ప్రసాద్, పసుపులేటి దినేష్, చంద్రకళ, కుప్పం, బెంగళూర్, పుంగనూరు, మదనపల్లి బాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ

**లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**పెబ్బేరు, జనవరి 26 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ కొనసాగుతోందని, ఒక్కో గ్రామంలో వందలాదిగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు.జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు గ్యారెంటీ లైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామంలో లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రాంతాల్లో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని,నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఈర్లదిన్నె గ్రామంలో 15 రేషన్ కార్డులు, 120 రైతు భరోసా,9 ఆత్మీయ భరోసా,71 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, ఒకే రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.గ్రామాలలో అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు, అవుతాయని, అదేవిధంగా సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని,భూమిలేని నిరుపేదలైన రైతు కూలీలకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందలేదని నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అధికారులు గ్రామాలలో విచారణ చేపట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాల లబ్ధిని చేకూర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్క శ్రీనివాస్ గౌడ్,తాసిల్దార్ లక్ష్మి,ఎంపీడీవో రవీందర్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,నాయకులు యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,బూరమోని రాములు యాదవ్,ఆవుల కురుమూర్తి,బీరం రాజశేఖర్ రెడ్డి, తిప్పాయిపల్లి మహేశ్వర్ రెడ్డి, యువజన నాయకులు శివప్రభ, మాజీ డైరెక్టర్ రాములు,జనార్దన్ నాయుడు, నరసింహనాయుడు, మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు, కావలి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్‌కు ప్రశంసా పత్రం



**చింతూరు, జనవరి 26 (నిఘా న్యూస్):** చింతూరులో గత 2 సంవత్సరాలుగా రవాణా శాఖలో పనిచేస్తున్న వడ్లమూడి వీర వెంకట సత్యనారాయణ చౌదరి కి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంశా పత్రాన్ని చింతూరు ఐటిడిఎపిఓ అపూర్వ భరత్ అందజేశారు.ప్రభుత్వం తరపున స్థానిక ఎపిఆర్ స్కూల్ గ్రౌండ్‌లో రిపబ్లిక్ డే ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ సేవలను ప్రజలకు అందించినందుకు గాను ప్రశంసా పత్రాలను అందజేశారు.

## కొత్తపల్లిలో జోరుగా కల్తీ కల్లు అమ్మకాలు

### డ్రగ్స్ కంటే ప్రమాదకరమైన అల్ఫ్రాజలంను వాడుతున్న తయారీదారులు



**నిజాంపేట్, జనవరి 26 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలో ఆదివారం గణతంత్ర దినోత్సవం నాడు యధేచ్చగా కల్లు అమ్మకాలు పకృతి ప్రసాదించే కల్లు కల్తీ చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. శ్రమ చేసి బడలిక తీరేందుకు పేదలు కూలీలు సేవించి మత్తు మందు కలిపి వారిని బానిసలు చేస్తున్నారు. కల్తీ కల్లు చేయడమే కాకుండా మత్తు కోసం అల్ప్రాజలం టాబ్లెట్లను కలిపి మద్యం ప్రియులతో చెలగాటం ఆడుతున్నారు. ఇందుకు ఫార్మా కంపెనీల సహకారం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆల్ఫాజూలం టాబ్లెట్లను అక్రమంగా తెప్పించుకున్నట్లు విశ్వనీయ సమాచారం అల్ఫ్రాజలం డ్రగ్స్ ను ముంబై నుంచి అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఎక్స్చేంజ్ అధికారులు అండతో కల్తీ కల్లు నారాయణఖేడ్ నియోజకవర్గం జోరుగా కల్తీ కల్లు అమ్మకాలు అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు కల్తీ కల్లు కిక్కు ఎక్కిస్తుంది. బ్రాందీ విస్కీల కంటే కల్లును సేవించేందుకు మందు బాబులు ఎగబడుతున్నారు. రాష్ట్రంలో గంజాయి తర్వాత అల్ఫ్రాజలం వాడుకుని అధికమని చెబుతున్నారు. పదేళ్ల క్రితం వరకు కల్లు కోసం డైజో పామ్ క్లోరల్ హైడ్రేట్లను వాడేవారు. ప్రస్తుతం వీటితో పోలిస్తే వెయ్యిరెట్లు ప్రమాదం కలిగించే అల్ఫ్రాజలం వాడుతున్నారు వేల కల్లు తయారుకి చిన్న ముక్క అల్ఫ్రాజలం కలిపితే సరిపోతుంది అల్ఫ్రాజలం 10 గ్రాములు ఐదు లక్షల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు గణతంత్ర దినోత్సవం రోజున ఇలాంటి అమ్మకాలు పాల్పడుతున్న వారిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న కొత్తకోట సిఐ రాంబాబు



**పెబ్బేరు, జనవరి 26 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న రాంబాబు ఆదివారం అత్యుత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ భాగాల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఆయన వీధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ఉత్తమ అత్యుత్తమ సేవా పథకం అందుకున్నారు. కొద్దికాలంలోనే ఉన్నతమైన స్థాయిలో పేరు సంపాదించుకున్న సిఐ రాంబాబుకు, ప్రశంస పత్రం రావడంతో స్థానిక సిబ్బంది ప్రజా ప్రతినిధులు పలు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ పలు నేరాలు అదుపు చేయడంతో పాటు రక్షణ క్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి ప్రశంసా పత్రాన్ని అందచేశారు.

## ఆక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**అంబర్‌పేట, జనవరి 26(నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవం (డ్రై డే) సందర్భంగా ఆదివారం గుట్టు చప్పుడు కాకుండా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించింది . దీనిని ఆసరాగా తిలక్ నగర్ చైతన్య నగర్ కు చెందిన జి. కృష్ణ అలియాస్ చెడ్డి కృష్ణ తన ఇంటి వద్ద ఆదివారం అక్రమంగా మద్యాన్ని కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు అక్కడికి చేరుకుని మద్యాన్ని విక్రయిస్తున్న కృష్ణ ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 19 మద్యం బాటిళ్లను (90-180 ఎమ్ ఎల్), 510 నగదును స్వాధీనం చేసుకున్నారు. కృష్ణపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సనాతన ధర్మమే భారతీయుల మనో బలం

- 21హెూమాలు, 300మంది దంపతులచే శ్రీ సుబ్రహ్మణ్యం యాగం
- ఆధ్యాత్మిక కేంద్రం నంద్యాల
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల, జనవరి 26 (నిఘా న్యూస్):** సనాతన ధర్మమే భారతీయుల మనో దైర్యం, బలం అని , దృష్టి ధోషాలు, నర దృష్టి, శత్రు బాధలు, చెడు కలలు, అనారోగ్య సమస్యలు, అంతుచిక్కని మనో వ్యధ, తదితర రుగ్మతలకు ఔషదంగా, విశేష రీతిలో ఉపాసించే దైవం శ్రీ సుదర్శ మూర్తి అని, సర్ప, కాలసర్ప, సంతాన, పితృ, రాహు, కేతు ధోషాలు తొలగించి విశేష ఫలితాన్ని, జ్ఞానాన్ని అనుగ్రహించే దైవం శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి అని, ప్రీతిగా, అష్టనాగ, అశ్లేషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్యం యాగం లోక కళ్యాణం కోసం సత్సంకల్పంతో నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో ఐదు రోజులుగా ఆలయ చైర్మన్ సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదార మధుసూదనరావు, ప్రధాన అర్చకులు యాదవల్లి కార్తికేయ శర్మల పర్యవేక్షణలో 21 హెూమాలు, 300 మంది దంపతులచే ఈ మహా యజ్ఞం, శ్రీ సుదర్శన యాగం నిర్వహించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నవ నందులు, నవ నరసింహ క్షేత్రాల నిలయం, అష్టదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం, అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వరుడుతో పాటు అనేక శైవ, వైష్టవ క్షేత్రాలు, నందవరం శ్రీ చౌదేశ్వరీ దేవి తదితర అమ్మవారి ఆలయాలకు నంద్యాల జిల్లా ప్రసిద్ధి అని పేర్కొన్నారు. నంద్యాల పట్టణం పవిత్రమైన పుణ్యభూమి అని, జిల్లాలోని నూటికి 98 శాతం మంచివారి దీవెనలతో తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ఎంపీగా గెలిపించారని జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంపీగా బైరెడ్డి శబరి ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ మహా సుదర్శన యాగ పూర్వక అష్ట నాగ అశ్లోషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్య యాగ పూజలలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం పూర్ణహుతి క్రతువులో పాల్గొన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికి యాగం అనంతరం ఆలయ చైర్మన్, ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్

### బీఆర్ఎస్ కౌన్సిలర్లపై మండిపడ్డ కాంగ్రెస్ కౌన్సిలర్లు




**తాండూరు జనవరి 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ కౌన్సిలర్లకు మింగు పడడం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ కౌన్సిలర్ల పై ఘాటుగా విమర్శించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రజా భవన్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నీరజ బాల్ రెడ్డి, పట్లోళ్ల రత్నమాల నర్సింలు, సల్మా ఫాతిమా, ప్రభాకర్ గౌడ్, వెంకన్న గౌడ్, తదితర కాంగ్రెస్ కౌన్సిలర్లు, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీబ్ లాలా కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే) ఆధ్వర్యంలో తాండూరులో ఎటువంటి అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పుడు జీవోలు సృష్టించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని మండిపడ్డారు. ఇప్పటికీ ఆ శిలాఫలాకాలకు మోక్షం లభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 243 కోట్లతో తాండూరులో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ కౌన్సిలర్లు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించని లేదని హెచ్చరించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విడతలవారీగా అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే కొన్ని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.



**వలిగొండ మండలం నాతళ్లగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబిస్తున్న పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల ప్రారంబోత్సవంలో పాల్గోని లబ్దిదారులకు ఉత్తర్వుల పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.**

**- వలిగొండ, జనవరి 26(నిఘా న్యూస్):**

## బ్యాడ్మింటన్‌లో... స్వర్ణ పతకం సాధించిన శాన్వి, ప్రియాంక్ జోడి




**హైదరాబాద్, జనవరి 26 (నిఘా న్యూస్):** అనంత్ బజాజ్ మెమోరియల్ తెలంగాణ స్టేట్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అండర్ 11గర్ల్స్ డబుల్స్ విభాగంలో మ్యాచ్ పాయింట్ అకాడమీ మరోసారి సత్తా చాటింది. ఈ సంస్థ తరఫున బరిలోకి దిగిన క్రీడాకారిణులు లట్టాల శాన్వి, ఎవిలిన్ ప్రియాంక్ జోడి అద్భుతమైన ఆటతో బంగారు పథకం గెలుచుకున్నారు. క్వార్టర్ ఫైనల్స్‌లో గోపీచంద్ అకాడమీ క్రీడాకారులు అధ్యా రెడ్డి, హరిని హెూట మీద 16/14, 15/4తో, సెమి ఫైనల్ మ్యాచ్‌లో ఇండియన్ బ్యాడ్మింటన్ అకాడెమీ క్రీడాకారిణులు నిధిత రెడ్డి, పీయూష జోడిపై 21/14 ,21/07 స్కోర్‌తో గెలిచి ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఫైనల్స్‌లో భాస్కర్ బాబు అకాడమీ క్రీడాకారిణులు సైనా శర్మ, కన్విక జోడిపై 21/11,12/21,21/19 స్కోరుతో గెలిచి విజేతలుగా నిలిచారు. 57నిమిషాల పాటు నువ్వా నేనా అనేరీతిలో సాగిన ఈ ఆటను చివరి వరకు ఇండియన్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ పద్మశ్రీ డాక్టర్ నాగేశ్వర రెడ్డి, పుల్లెల గోపిచంద్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సింగిల్స్ ప్లేయర్ ప్రణయ్ విజేతలకు బహుమతులు అందజేశారు. శాన్వి లట్టాల, ఎవిలిన్ ప్రియాంక్ జోడి నగదు పురస్కారంతో పాటు ట్రోఫీ, బజాజ్ గిఫ్ట్ హాంఫర్ గెలుచుకున్నారు. మ్యాచ్ పాయింట్ అకాడమీ ఫౌండర్ చైర్మన్ వేణు ముప్పాల మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారుడు, కోచ్ జేబీఎస్ విద్యాధర్, కోచ్ భీమరశెట్టి రాధా కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేటితో ఐదేళ్ల చెత్త పాలనకు తెర

- ఐదేళ్లలో అడుగడుగున అవినీతిమయం
- టపాసులు కాల్చిన ఆదివాసి సంఘాలు






**ఇల్లందు, జనవరి 26 (నిఘా న్యూస్):** ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం నేటితో కాలం ముగియనుండటంతో పట్టణ వాసులు టపాసులు కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఐదేళ్లలో పాలకవర్గం అడుగడుగునా అవినీతిమయంతో ఆడింది ఆటగా పాడింది పాటగా సాగించారన్నారు. బందువర్గానికి కాంట్రాక్టు పనులు ఇస్తూ బిల్లులు వేను వెంటనే చేయించు కోవడంలో కీలకంగా వ్యవహరించిన పాలకవర్గం అంటూ ఆదివాసి సంఘాలు ఆరోపణలు చేశాయి. 2020 గణేష్ నవరాత్రులు బతకమ్మ, దసరా ఉత్సవాల పేరిట చేసింది కొంత బిల్లులు పెట్టి దోచింది కొండంత ప్రతి సంవత్సరం ఇదే తంతు అంటూ సంఘాలు పేర్కొన్నాయి , ప్రతి పనికి కమిషన్ల దందా. కాంట్రాక్టు పనులకు పర్సంటేజ్ లు పుచ్చుకోవడం ఐదేళ్లగా కొనసాగించా రన్నారు. పాలకవర్గం చేసిన చెత్త పనులకు ఆయన సహకరించారు. అంటూ అందర్నీ బాగాస్వాములు చేస్తూ చెప్పకనే చెబుతున్నట్టు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పాలకవర్గం చేసిన చెత్త పనులకు నిదర్శనం 19 వ వార్డులో పట్టణ ప్రకృతి వనం ఒకటి చాలు కళ్ళకు కనబడేటట్లు ఉంది పాలకవర్గ అవినీతి అంటూ ఎద్దేవా చేసిన సంఘాలు, మైక్ ముందు కూర్చొని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవటం పాలకవర్గానికి మాత్రమే చెల్లుబాటు అవుతుందన్నారు. ఐదేళ్ల అసమర్ధత పాలన బుగ్గ వాగులో పేరకపోయిన చెత్తలా ఉందన్నారు.

## చంద్రాజుపాలెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బెల్లంకొండ, జనవరి 26 (నిఘా న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో చంద్రాజుపాలెం గ్రామంలో జడ్.పి.హెచ్ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు నరసరావుపేట పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓర్చు ఆనంద్ పాల్గొనడం జరిగింది. ముందుగా గంగారావు మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి జండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం స్కూల్ విద్యార్థులు మార్చి ఫాస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి గుంజ గంగారావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని వర్ణిస్తూ, ఎందరో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేయడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రతి మనిషి స్వేచ్చగా జీవించాలని తెలియజేయడం జరిగింది. ఈ సభకు అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, జయరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ హై స్కూల్ చైర్మన్ బాలిబోయిన నరసింహారావు వేపనగుంట్ల నరేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సార్వభౌమత్వానికి ప్రత్యేకగా త్రివర్ణ పతాకం

### గన్ను చేత పట్టిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి, జనవరి 26 (నిఘా న్యూస్):** భారత ప్రజాస్వామ్య చరిత్రలో గణతంత్ర దినోత్సవం ఓ అపూర్వమైయిన మైలురాయిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి రావడం ద్వారా దేశ ప్రజలు తమ హక్కులు విధులను సమర్థంగా వినియోగించుకునే. విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠంగా నిలిచిందన్నారు. త్రివర్ణ పతాకం సమైక్యత, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు విశిష్ట సేవలను గుర్తించి, వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించి వారి ప్రతిభను ప్రోత్సహించారు.

**చిన్నారుల దేశభక్తి..**

సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. దేశభక్తి గేయాలు, నృత్యాలు, ఏకరూప దుస్తుల్లో ప్రదర్శించిన దేశభక్తి భావనఅందరి మనసులను దోచుకున్నరన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన సంక్షేమ పథకాల శకటాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాల విజయాలు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని పేర్కొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 26(నిఘా న్యూస్):** ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల ప్రారంభోత్సవ సభకు టీజీఆర్డీసీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించారు. గ్రామంలో మంజూరైన 86 ఇందిరమ్మ ఇండ్లు , 296 మందికి రైతు భరోసా ,52 మందికి ఆత్మీయ భరోసా ,211 నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇది నిరంతర ప్రక్రియనే అర్హులందరికీ పథకాలు అందుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని పదేళ్లలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇప్పుడు ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ప్రత్యేక అధికారి రంగారావు, ఎంపీడీఓ శ్రీవాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి , డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి , మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ మాజీ ఎంపీపీ హరిత ధనరాజ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కృష్ణారెడ్డి, చిత్తారి, కొండల్ రెడ్డి, రాము యాద్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com